# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**సుఖమయం, శుభదాయకం, అయిన లోకం సామాజిక ప్రగతి, వేడి మంచు, నల్లని వెలుగుల్లా అసంబద్ధమైనవే. అనర్థాలను సృష్టించని భౌతిక అభివృద్ధి ఉండదు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక: 36 శనివారం 18 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# విభజన సమస్యలు పరిష్కరించండి

## ప్రధానికి జగన్ వినతి

**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**

ప్రధాని మోదీతో ఏపీ సీఎం జగన్ భేటీ అయ్యారు. పార్లమెంటులోని పీఎం ఆఫీసులో ఇరువురు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాల ప్రస్తావించారు. పోలవరానికి తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు! పలు అంశాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు సీఎం జగన్!

**మోదీకి జగన్ ఇచ్చిన వినతి పత్రంలోని అంశాలు**

1. రాష్ట్ర విభజన జరిగి 9 సంవత్సరాలు కావొస్తోంది. ఇప్పటివరకూ నెరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగులోనే ఉన్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన చాలా అంశాలు పరిష్కారానికి నోచుకోలేదు. వీటిపై వెంటనే దృష్టిసారించండి.
2. గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్రం

(మిగతా 2లో)





## అలజడి రేపుతున్న కరోనా వైరస్

**హైదరాబాద్ :**

తగ్గిపోయిందనుకున్న కరోనా వైరస్ తిరిగి అలజడి రేపుతోంది. గడిచిన కొన్ని రోజులుగా దేశంలో కేసులు ఒక్కసారిగా పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 754 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. 4 నెలల తర్వాత ఇవే గరిష్ట కేసులు కావడం ఆందోళన కలిగించే అంశం. కోవిడ్తో కర్ణాటకలో ఒకరు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఇది మరోసారి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఈ మరణంతో కలిపి భారత్‌లో కోవిడ్ కారణంగా మృత్యువాతపడిన వారి సంఖ్య 5.30 లక్షలకు చేరుకుంది. తాజా కేసులతో దేశంలో ఇప్పటివరకూ కరోనా వైరస్ బారినపడిన వారి సంఖ్య 4.46 కోట్ల (4,46,92,710)కు ఎగబాకింది.
దేశంలో ప్రస్తుతం 4,633 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన వారం రోజులుగా కోవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని హెచ్చరించింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాలకు ఈ మేరకు లేఖ రాసింది. 'టెస్ట్, ట్రాక్, ట్రీట్'తో పాటు వ్యాక్సినేషన్

(మిగతా 2లో)

# గ్రూప్-1 ప్రిలిమ్స్, టీఎస్‌పీఎస్సీ రద్దు

**హైదరాబాద్ :**

గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను కూడా టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. ఇప్పటికే ఏఈ పరీక్ష తో పాటు టౌన్ ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్ ఎగ్జామ్ పేపర్లను రద్దు చేసింది. తాజాగా గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను కూడా రద్దు చేస్తూ టీఎస్‌పీఎస్సీ నిర్ణయం తీసుకుంది. పేపర్ లీకేజీ వ్యవహారంపై తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నాయి.

(మిగతా 2లో)




# భారీ ఆయుధాల కొనుగోళ్లకు భారత్



**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**

దేశ రక్షణ కోసం ఆయుధాలు కొనేందుకు కొనేందుకు భారత్ సిద్ధమైంది. భారీ స్థాయిలో ఆయుధాలు కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2018 నుంచి 2022 మధ్య కాలంలో ఎక్కువగా ఆయుధాలు దిగుమతి చేసుకున్న టాప్-5 దేశాల్లో ఇండియా మె?దటి స్థానంలో ఉంది. ఆ తరువాతి స్థానాల్లో సౌదీ అరేబియా, ఖతర్, ఆస్ట్రేలియా,

(మిగతా 2లో)



## సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత కు ఎదురుదెబ్బ

**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన పిటిషన్‌ను త్వరగా పరిష్కరించాలన్న కవిత అభ్యర్థనను సుప్రీం తిరస్కరించింది. ఈనెల 24నే విచారిస్తామని ఉన్నతన్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈడీ తనను విచారణకు పిలవడాన్ని సవాల్ చేస్తూ కవిత సుప్రీంలో పిటిషన్ దాఖలు చేయగా... 24న విచారిస్తామని కోర్టు తెలిపింది. నిన్నటి (మార్చి 16న) ఈడీ విచారణకు కవిత గైర్హాజరయ్యారు. దీంతో ఈనెల 20న విచారణకు రావాలని కవితకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 20 తేదీలోపే తన పిటిషన్‌పై విచారణ జరపాలని మరోసారి సుప్రీంకోర్టును కవిత అభ్యర్థించింది. అయితే కవిత పిటిషన్‌ను తాము ముందు చెప్పిన విధంగా 24నే విచారిస్తామని.. దాంట్లో ఎలాంటి మార్పు లేదని

(మిగతా 2లో)

# తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్

### భారీ టెక్స్ టైల్ పార్కకు శ్రీకారం

**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**

తెలంగాణకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో పాటు, లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా కేంద్రం ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఈ మేరకు తెలంగాణతో సహా పలు రాష్ట్రాలలో టెక్స్‌టైల్ రంగాన్ని పెంచేందుకు పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలియజేశారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా తన ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. ఇంకా ఈ పార్కుల ద్వారా టెక్స్‌టైల్స్ రంగానికి అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తాయని, కోట్లాది పెట్టుబడులను ఆకర్షిస్తుందని, లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు.
"పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కులు 5ఈ (ఫార్మ్ నుంచి ఫైబర్ నుంచి ఫ్యాక్టరీ నుంచి ఫ్యాషన్ నుంచి ఫారిన్ వరకు) లక్ష్యదృష్టికి అనుగుణంగా టెక్స్‌టైల్స్ రంగాన్ని పెంచుతాయి. తమిళనాడు, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఎంపీ, యూపీలలో పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు కానున్నాయని పంచుకోవడానికి సంతోషిస్తున్నాను. పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కులు టెక్స్‌టైల్స్ రంగానికి అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పించి కోట్లాది పెట్టుబడులను ఆకర్షిస్తాయి. వాటితో పాటు లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి. ఇది 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మేక్ ఫర్ ది వరల్డ్'కి



గొప్ప ఉదాహరణ అవుతుంది. ప్రగతికాపిఎంమిత్ర' అంటూ తన ట్వీట్ ద్వారా తెలియజేశారు.

### అసలు ఏమిటీ 'పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కులు'..?

కరోనా సమయంలో ప్రధాని మోదీ ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించాలని దేశంలోని యువతకు పిలుపినిచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆశయాన్ని సాకారం చేసేందుకు వేసిన ఆడుగులలో ఈ పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు కూడా ఒక భాగం. ప్రపంచ టెక్స్‌టైల్స్ రంగంలో భారతదేశాన్ని కూడా బలపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ 9ని సాధించడంలో పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్కులు ఉపయోగపడతాయని కేంద్రం భావిస్తోంది. ఎలా అంటే 'స్థిరమైన మౌలిక సదుపాయాలను నిర్మించి, స్థిరమైన పారిశ్రామికీకరణను,

(మిగతా 2లో)

# విభజన సమస్యలు పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థికశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించింది. కీలక అంశాలన్నీ ఇంకా పెండింగులోనే ఉన్నాయి.

3. 2014?15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ. 36,625 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయి. రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ చేస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం ప్రభుత్వం చెప్పింది. ఈ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వండి.

4. గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు. ఈ ప్రభుత్వం తప్పు లేకపోయినప్పటికీ నిబంధనలు ప్రకారం ఇచ్చిన రుణపరిమితిని కూడా తగ్గించారు. 2021?22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారు. కోవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో జోక్యంచేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోండి.

5. పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాలవాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణాన్ని సాగిస్తోంది. ఈ ప్రాజెక్టు విషయలో కేంద్రం ప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవ రూపంలోకి వస్తుంది. ఫలితాలు ప్రజలకు అందుతాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానానుంచి రూ.2600.74 కోట్ల రూపాయలు ఖర్చుచేసింది. గడచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్లో ఉన్నాయి. ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వండి.

6. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ. 55,548 కోట్లుగా నిర్థారించింది. వెంటనే దీనికి ఆమోదించండి.

7. తాగునీటి సరఫరా అంశాన్నికూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలని, ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారీగా నిబంధనలను సడలించండి.

8. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుంది. డీబీటీ పద్ధతిలో ముంపు బాధితులకు ఈ సహాయం అందిస్తే జాప్యాన్ని తగ్గించవచ్చు.

9. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహాక్గా రూ.10వేల కోట్లు మంజూరు చేయాలి.

10. తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయి. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరాచేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉంది. వీటిని వెంటనే ఇప్పించండి.

11. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోంది. దీనివల్ల ఖఓఉఐఐజ కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోంది. దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోంది. ఈ విషయంలోఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేనని నీతి ఆయోగ్ కూడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోండి. కేంద్ర ప్రభుత్వం వినియోగించని రేషన్ కోటాను రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా కోరుతున్నాను.

12. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చింది. దీనివల్ల రాష్ట్రానికి గ్రాంట్లు, పన్ను రాయితీలు లభిస్తాయి. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుంది. పెద్ద ఎత్తున పరిశ్రమలు రావడమేకాకుండా, సేవారంగం విస్తరిస్తుంది. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులేసేందుకు తోడ్పడుతుంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వండి.

13. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేశాం. ప్రతిజిల్లాకు సుమారుగా 18 లక్షలమంది జనాభా ఉన్నారు. కొత్తగా కేంద్రం మంజూరుచేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్తంగా 14 మాత్రమే ఉన్నాయి. మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరుచేయాలని కోరుతున్నాను. ఈ కాలేజీలకు సంబంధించిన పనులు అత్యంత వేగంగా ముందుకు సాగుతున్నాయి. వీటికి సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయపడాలని విజ్ఞప్తిచేస్తున్నాను. అని మోదికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

14. వైయస్సార్ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఏపీ పునర్విభజనచట్టంలో కేంద్రం హామీ ఇచ్చింది. ఈ ప్లాంట్ నిలదొక్కుకోవాలంటే ఖనిజ కొరత లేకుండా ఏపీ ఎండీసీకి గనులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# అలజడి రేపుతున్న కరోనా వైరస్

(మొదటిపేజీ తరువాయి)

వ్యూహాన్ని అమలు చేయాలని సూచించింది.

- కొత్తగా కేసుల్లో పెరుగుదలకు కారణం కోవిడ్ కొత్త వేరియంట్ చీః.1.5 కారణమని భావిస్తున్నారు. చీః.1కి ఇది పరివర్తన చెందిన రకమని చెబుతున్నారు. చైనా, సింగపూర్, అమెరికాలో కేసుల పెరుగుదలకు ఈ వేరియంటే కారణమని తెలుస్తోంది. దీన్ని అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.
- కరోనా నిర్ధారణ పరీక్షల సంఖ్య పెంచాలని, వైరస్ బారినపడిన వారిని గుర్తించి తగిన చికిత్స అందించాలని కేంద్రం సూచించింది.
- మహారాష్ట్రలో మరోసారి కోవిడ్ వైరస్ కలకలం సృష్టిస్తోంది. ఎప్పటిలాగే ఈ రాష్ట్రంలో వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది. గడిచిన వారం రోజుల్లో మహారాష్ట్రలో కోవిడ్ కేసులు 355 నుంచి 668కి ఎగబాకాయి.
- మహారాష్ట్రతో పాటు గుజరాత్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది.
- తెలంగాణలో ఒక్క రోజే 54 కేసులు నమోదవడం కలకలం రేపుతోంది. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఎక్కువ కేసులు ఉన్నాయి.
- కోవిడ్తో పాటు వైరల్ ఫీవర్లు కూడా పంజా విసురుతున్నాయి. లక్షణాలు కూడా ఇంచుమించు ఒకేలా ఉండటంతో కరోనా మహమ్మారా? వైరల్ జ్వరమా అర్థంకాని గందరగోళ పరిస్థితి నెలకొంది.
- అంతర్జాతీయ ప్రయాణికులతో పాటు వైరస్ తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో నమూనాలను సేకరించి జీనోమ్ సీక్వెన్సింగ్ చేపట్టాలని కేంద్రం దిశానిర్దేశం చేసింది.
- ఊ3ఔ2 వైరస్ కేసులు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. మొత్తం మీద మళ్లీ మాస్కులు ధరించడం, గుంపులుగా గుమికూడకపోవడం లాంటి రక్షణ చర్యలు కచ్చితంగా పాటించాల్సిన రోజులు వచ్చినట్లే కనిపిస్తోంది.!

# గ్రూప్-1 ప్రిలిమ్స్, టీఎస్పీఎస్సీ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నపత్రాల లీకేజీ కేసు నిందితుడు ప్రవీణ్ పెన్డ్రైవ్ లో ఇప్పటికే గుర్తించిన మూడు పరీక్షల ప్రశ్నపత్రాలతో పాటు, మరో రెండు పరీక్షలకు సంబంధించిన క్వశ్చన్ పేపర్లు కూడా ఉన్నట్టు ఎఫ్ఎస్ఎల్ అధికారులు గుర్తించారని తెలుస్తోంది. అవి కాక.. ఎంవీఐ, గ్రౌండ్వాటర్ ఎగ్జామ్ పేపర్లు కూడా అతడి పెన్డ్రైవ్లో ఉన్నట్టు గుర్తించామని ఎఫ్ఎస్ఎల్ అధికారులు ప్రత్యేక దర్యాప్తు బృందానికి సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. ఏఈ పరీక్ష ప్రశ్నపత్రంలాగా మిగతా పరీక్షలకు సంబంధించిన క్వశ్చన్ పేపర్లను సైతం ప్రవీణ్ ఇంకెవరికైనా ఇచ్చాడా? లేక అతడి పెన్డ్రైవ్కు మాత్రమే అవి పరిమితమయ్యాయా? అనే విషయాన్ని తేల్చేపనిలో ఎఫ్ఎస్ఎల్ అధికారులు నిమగ్నమయ్యారు. అలాగే, ప్రవీణ్ మొబైల్ను స్వాధీనం చేసుకున్న పోలీసులు దాన్ని పరిశీలించగా.. పలువురు మహిళల నగ్నచిత్రాలు, అశ్లీలపదజాలంతో కూడిన చాటింగ్లు, 50కి పైగా నగ్న వీడియోలు ఉన్నట్టు తెలిసింది. అతడికి న్యూడ్ కాల్స్ చేసిన మహిళలు ఎవరో గుర్తించడంపై పోలీసులు దృష్టి సారించారు.

# భారీ ఆయుధాల కొనుగోళ్లకు భారత్

(మొదటిపేజీ తరువాయి)

చైనాలు ఉన్నాయి. మరోవైపు... ఎక్కువగా ఎగుమతి చేసిన టాప్-5 దేశాలు.. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, చైనా, జర్మనీలు వరుసలో ఉన్నాయి.రష్యా ఎగుమతి చేసే ఆయుధాల్లో ఎక్కువగా 31శాతం ఇండియానే కొనుగోలు చేసింది. 2018-22 కాలంలో ఫ్రాన్స్ ఎగుమతి చేసిన ఆయుధాల్లో ఎక్కువ శాతం ఇండియాకే వచ్చాయి. 62 కాంబట్ ఎయిర్ క్రాఫ్ట్, 4 సబ్ మెరియన్స్ ఒప్పందాలు జరిగాయి. 2018 కంటే ముందుతో పోల్చితే ఇది 489 శాతం ఎక్కువ. ఈ లెక్కలతో రష్యా తరువాత ఎక్కుగా ఆయుధాలు మనకు ఫ్రాన్స్ నుంచే వస్తున్నట్లైంది. పదేళ్లలో ప్రపంచంలో అత్యంత ఎక్కువగా ఆయుధాలు దిగుమతి చేసుకునే దేశంగా భారత్ నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా 100 ఆయుధాలు ఎగుమతి అవుతుంటే.. అందులో 11 మన దేశానికే వస్తున్నాయి. 2022 ఏప్రిల్ లో లోక్ సభలో రక్షణశాఖ మంత్రి ఓ మాట చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం. ఇందులో భాగంగా దిగుమతులు తగ్గించి మేక్ ఇన్ ఇండియాను ప్రమోట్ చేయాలి. మేక్ ఇన్ ఇండియా ఆయుధాలతో 2025 నాటికి లక్ష 75వేల కోట్ల టర్నోవర్ సాధించాలి. కానీ, ఆచరణలో మాత్రం ఇతర దేశాల నుంచి దిగుమతులకే ప్రాధాన్యమిస్తోంది.అందుకు ఓ ఉదాహరణే ఈ రిపోర్టు నౌకాదళం, సైన్యానికి అవసరమైన బ్రహ్మోస్ క్షిపణులు, శతఘ్ని వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు, హెలికాప్టర్లు తదితరాలను సేకరించేందుకు దాదాపు రూ.70,584 కోట్లు వెచ్చించనున్నారు.రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్సింగ్ అధ్యక్షతన సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ ఆయుధ వ్యవస్థలన్నింటినీ దేశీయంగానే సమకూర్చుకోనున్నారు.అయితే ఇందులో నేవీ ప్రతిపాదించిన 'శక్తి' ఎలక్ట్రానిక్ వ్యవస్థలు, సముద్ర గస్తీ హెలికాప్టర్లు, ఆయుధాలు, ఇతర పరికరాల విలువే దాదాపు రూ.56వేల కోట్ల మేర ఉంది. సైన్యం కోసం కొనుగోలు చేయనున్న వాటిలో కె-9 వజ్ర-టి, 155ఎంఎం/52 అటాగ్స్ శతఘ్నులు వంటి ఇతర ఆయుధాలున్నాయి. మెరైన్ డీజిల్ ఇంజిన్ కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం లభించడం కీలకమైన అంశంగా రక్షణశాఖ అధికారులు భావిస్తున్నారు. ఇటువంటి ఇంజిన్లను దేశీయంగానే అభివృద్ధిపరచి తయారు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. తాజా ఆమోదంతో 2022-23 ఆర్థిక సంవత్సరంలో సైనికాయుధాలు, పరికరాల కొనుగోళ్లకు రూ.2,71,538 కోట్ల వ్యయానికి ఆమోదం లభించినట్లైంది. ఈ మొత్తంలో 98.9శాతం నిధులను దేశీయ పరిశ్రమల నుంచి సేకరించేందుకే కేటాయించాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయంగా తెలుస్తోంది.

# సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత కు ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఈడీ అధికారులు మార్చి 20న సోమవారం తమ కార్యాలయానికి వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందేనని కవితకు మరోమారు నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఈ నెల 24న సుప్రీంకోర్టులో తన పిటిషన్ విచారణ జరిగేంత వరకూ ఆగాలని కవిత చేసిన అభ్యర్థనను ఈడీ తోసిపుచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అరుణ్ రామచంద్ర పిళ్లైని గురువారం ప్రత్యేక కోర్టు ముందు ప్రవేశపెట్టిన ఈడీ ఆయనను కవితతో కలిపి ముఖాముఖి ప్రశ్నించాల్సి ఉందని తెలిపింది. దీంతో ప్రత్యేక న్యాయస్థానం అరుణ్ పిళ్లై కస్టడీని మార్చి 20 వరకు పొడిగించింది. మార్చి 20న ఉదయమే కవిత-అరుణ్ పిళ్లైల మధ్య ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి, వాస్తవాలు రాబట్టుకునేందుకు ఈడీ రంగం సిద్ధం చేసిందని, కవిత ఈడీ దర్యాప్తు నుంచి తప్పించుకునే అవకాశాలు లేవని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. కాగా, కవిత రెండు రోజుల క్రితమే ఈడీకి లేఖ రాసి సిద్ధంగా ఉంచారని, సాధ్యమైనంత వరకు ఈడీ దర్యాప్తు తప్పించుకోవాలని ఆమె ప్రయత్నిస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఒకవేళ కవిత విచారణకు సహకరించకపోతే ఈ దఫా విచారణ తర్వాత ఆమెను అరెస్టు చేసే అవకాశాలున్నాయని అధికార వర్గాలు అంటున్నాయి.

## తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్

(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కరణలను ప్రోత్సహించడం'.

ఈ క్రమంలోనే వస్త్ర పరిశ్రమలోని చెయిన్ సిస్టమ్ కోసం సమగ్ర స్థాయిలో ఆధునిక పారిశ్రామిక మౌలిక సదుపాయాల సౌకర్యాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ పథకం పనిచేస్తుంది. ఇది లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడంతో పాటు ఇండియన్ టెక్స్టైల్స్ను ప్రపంచ స్థాయిలో మెరుగుపరుస్తుంది. ఇంకా ఈ పార్కులు మన దేశానికి పెట్టుబడులను ఆకర్షించడంలో, ఉపాధి కల్పనను పెంపొందించడంలో, గ్లోబల్ టెక్స్టైల్ మార్కెట్లో బలంగా నిలదొక్కుకోవడంలో సహాయపడుతుంది. ఈ పార్కులు టెక్స్టైల్ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి, ఆపై విజయవంతం కావడానికి అవసరమైన అనుసంధానాలను కలిగి ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు కాబోతున్నాయి.

## ఉగాదిన బ్రహ్మానందానికి ఘన సన్మానం



ఉగాది రోజున ఎఫ్. ఎన్. సి. సి ( ఫిలింనగర్ కల్చరల్ సెంటర్) ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉగాది సందర్భంగా ప్రముఖ నటుడు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కిన హాస్యబ్రహ్మ బ్రహ్మానందాన్ని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ సత్కరించబోతోంది. ఉగాది రోజు అంటే ఈనెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు బ్రహ్మానందం ఘనంగా సత్కరించబోతోంది ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ కమిటీ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ, క్రీడా రంగాల వారు మాత్రమే కాకుండా అన్ని రంగాల ప్రముఖులు పాల్గొన బోతున్నారు. ఇక ఈ సత్కారాన్ని స్వీకరించవలసిందిగా శుక్రవారం ఉదయం ఎఫ్. ఎన్. సి. సి సెక్రెటరీ ముళ్ళపూడి మోహన్, కమిటీ మెంబర్ పెద్దిరాజు, గోపాలరావు, ఎఫ్. ఎన్. సి. సి కల్చర్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ కొండేటి బ్రహ్మానందం నివాసానికి వెళ్లి కోరారు.

# వైసీపీ వర్సెస్ టీడీపీ : విశాఖ కేంద్రంగా కొత్త రాజకీయం షురూ !

**అమరావతి**




విశాఖ ఇపుడు ఏపీలో హాట్ టాపిక్ గా ఉన్న సిటీ. 2019 దాకా విశాఖ ఏపీలో మెగా సిటీ మాత్రమే. విజయవాడ రాజకీయ రాజధానిగా ఉంటూ వచ్చింది. అమరావతిని అసలైన రాజధానిగా నాటి టీడీపీ ప్రభుత్వం ప్రకటించింది. వైసీపీ అధికారంలోకి వస్తూనే మూడు రాజధానుల అజెండాను నెత్తిన ఎత్తుకుంది. అదే టైం లో అనూహ్యంగా విశాఖ వైపు జగన్ చూసారు. నిజానికి వైసీపీ 2014లో అధికారంలోకి వస్తే ప్రకాశం జిల్లా పరిసర ప్రాంతాలలో రాజధాని ఏర్పాటు చేస్తారని ప్రచారం సాగింది.అయితే మూడు రాజధానుల ముచ్చటను వైసీపీ తెచ్చిపెట్టింది. నిజానికి ఇది గత మూడేళ్ళుగా వినిపిస్తున్న పాత మాటే. మొదట్లో అయితే విశాఖ ప్రజానీకం ఎంతో కొంత ఆసక్తిని ప్రదర్శించారు కానీ రాను రానూ ఆ ఇంటరెస్ట్ తగ్గిపోతూ వచ్చింది. విశాఖ రాజధాని నినాదంతో 2021లో జరిన విశాఖ మేయర్ సీటుని గెలుచుకున్న వైసీపీ రెండేళ్ళు గడచినా ఆ దిశగా ఎలాంటి యాక్షన్ ప్లాన్ రెడీ చేయలేకపోయింది.మరో వైపు విశాఖ కేంద్రంగా పెట్టుబడులు వస్తాయని ఊదరగొట్టడమే కానీ జరిగినదైతే ఇసుమంత లేదు. దాంతో రీసెంట్ గా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పేరిట విశాఖలో భారీ ఎత్తున సదస్సు నిర్వహించి 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని ప్రచారం చేసుకున్నా విశాఖ సహా ఉత్తరాంధ్రా పట్టభద్రులు యువత అసలు కనికరించలేదు.మరో వైపు చూస్తే విశాఖ చుట్టూ వైసీపీ తిప్పుతున్న రాజకీయం బూమరాంగ్ అయిందని తాజా ఎమ్మెల్సీ ఫలితాలు నిరూపించాయి. ఇంకో వైపు విశాఖను అభివృద్ధి కేంద్రంగా చేస్తామని చంద్రబాబు చెబుతున్న మాటలు చేస్తున్న ప్రచారానికి జనాల నుంచి మద్దతు దక్కుతోంది అని అంటున్నారు. విశాఖను రాజధానిగా కంటే నంబర్ వన్ సిటీగా ఉపాధి కేంద్రంగా మార్చాలన్నదే యువత ప్రధాన డిమాండ్.అందుకే వారు కట్టకట్టుకుని మరీ వైసీపీని ఒడించేశారు అని అంటున్నారు. ఈ పరిణామాలు ఇలా ఉండగా విశాఖ నుంచి ఈ ఉగాది ముహూర్తాన పాలన ప్రారంభిస్తామని చెప్పిన సీఎం జగన్ దాని కాస్తా జూలైకి వాయిదా వేశారు. అంటే మరో నాలుగు నెలల టైం అన్న మాట. ఇపుడు ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఫలితాలు చూసిన తరువాత విశాఖను ఫోకస్ చేస్తూ సీమను పక్కన పెట్టడం పట్ల ఆ వైపు నుంచి వస్తున్న అసంతృప్తితో ఎమ్మెల్సీ ఎన్నికలలో షాక్ ఇచ్చేస్తునాయి.దాంతో జగన్ విశాఖ రాజధాని అన్న మాట కానీ విశాఖ నుంచి పాలన కానీ ఎంతవరకూ ఆచరణలో ముందుకు సాగుతుంది అన్న చర్చ సాగుతోంది. జూలైలో విశాఖ నుంచి పాలన అన్నది వైసీపీ పెట్టుకున్న చివరి ముహూర్తంగానే భావిస్తున్నారు. అది కనుక అమలులోకి రాకపోతే మాత్రం వైసీపీ ఏలుబడిలో విశాఖ రాజధాని అన్న మాటను మరచిపోవచ్చు అంటున్నారు.ఇంకో వైపు చూస్తే ఉత్తరాంధ్రా ఓటర్ల మనోగతం ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా ఎంతో కొంత బయటపడిన నేపథ్యంలో టీడీపీ కూడా విశాఖ రాజధాని మీద గట్టిగానే అటాక్ చేస్తుంది అని అంటున్నారు. దానికి నాందిగా అయ్యన్నపాత్రుడు ఉత్తరాంధ్రా జగన్ని చీ కొట్టింది అని హాట్ కామెంట్స్ చేశారు. విశాఖను తామే అభివృద్ధి చేస్తామని టీడీపీ నాయకులు గట్టిగా ఇక మీదట చెప్పబోతున్నారు.విశాఖను ఆర్థిక రాజధానిగా చేసి ఉత్తరాంధ్రా వెనకబాటుతనాన్ని టీడీపీ రూపు మాపుతుందని అంటున్నారు. ఇదిలా ఉండగా ఒక వైపు ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఫలితం వైసీపీకి యాంటీగా వస్తున్న నేపథ్యంలో విశాఖ ఆంధ్రా వర్సిటీ వద్ద గో బ్యాక్ సీఎం సర్.. అమరావతి రాజధానిని నిర్మించండి అంటూ రాసి ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.జన జాగరణ సమితి పేరిట వెలసిన ఈ ఫ్లెక్సీలు విశాఖలో దుమారం రేపుతున్నాయి. ఏయూ ఎంట్రీ గేట్ తో పాటు విశాఖలో ప్రధానమైన ప్రాంతాలలో సైతం జన జాగరణ సమితి పేరుతో ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు కావడం సంచలనం రేపుతోంది. దీని వెనక ఎవరు ఉన్నారన్న దాని పైన పోలీసులు ఆరా తీస్తున్నారు. జగదాంబ మద్దిలపాలెం సిరిపురం ఆశిల్ మెట్ట తదితర కూడళ్లలో పోస్టర్లు కూడా ఏర్పాటు చేసి మరీ వైసీపీ యాంటీ స్టాండ్ ని చాటారు.ఇక ఏయూ అధికారులు అయితే దీన్ని తొలగించారు. అనంతరం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశాఖ మన రాజధాని అక్కడ నుంచే పాలన అని జగన్ చెప్పి చాలా రోజులు అయింది. అయితే ఇపుడే ఎందుకు ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అది కూడా ఎమ్మెల్సీ ఫలితాలు ఒక వైపు వస్తూంటే మరో వైపు ఇలా చేయడం పట్ల చర్చ సాగుతోంది. మొత్తానికి విశాఖ చుట్టూ రాజకీయం కొత్త మలుపు తీసుకునే అవకాశాలు అయితే కనిపిస్తున్నాయి. మరి ఈ నేపథ్యంలో వైసీపీ ఏ రకంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తుంది అన్నది చూడాలని అంటున్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

## ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్

**విజయవాడ:**

పనితీరు ఆధారంగా ఏపీలో ఇద్దరు, ముగ్గురు మంత్రుల్ని తొలగించి వారి స్థానంలో మరికొందర్ని భర్తీ చేస్తారనే వార్తలు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పనితీరు ఆధారంగా మంత్రులపై చర్యలు ఉంటాయని క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చెప్పినట్లుగా ప్రచారం జరుగుతోంది. పనితీరు బాగోలేని మంత్రులను తొలగించేందుకు వెనుకాడనని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరిగింది. మంగళవారం క్యాబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారని పని తీరు బాగోలేని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించినట్లు కథనాలు వెలువడ్డాయి. సీఎం వ్యాఖ్యలతో ఏపీ క్యాబినెట్‌లో కీలక మార్పులు చోటు చేసుకుంటాయని ఊహాగానాలు మొదలయ్యాయి. మంత్రులు దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాల్ పేర్లు తెరపైకి వచ్చాయి. వీరితో పాటు మరో మంత్రిని కూడా ఇంటికి పంపుతారని ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన తర్వాత క్యాబినెట్‌లో మార్పులు చేర్పులు ఉంటాయని నేతలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో కొన్ని సామాజిక వర్గాకలు ప్రాధాన్యత లేకుండా పోయింది. ప్రధానంగా కమ్మ, క్షత్రియ, బ్రాహ్మణ, వైశ్య వర్గాల నుంచి మంత్రి వర్గంలో ప్రాతినిథ్యం లేదు. రాష్ట్రంలో నియోజక వర్గాల వారీగా ఓటర్ల ప్రభావం, రానున్న ఎన్నికల్లో ఓటింగ్ సరళిని ప్రభావితం చేసే అంశాలపై ముఖ్యమంత్రి జగన్ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తెప్పించుకుంటున్నారు. క్షేత్ర స్థాయి సమాచారం ఆధారంగా మంత్రుల స్థానాల్లో మార్పులు చేస్తున్నారా లేకుంటే పనితీరు ఆధారంగా వేటు వేసేందుకు సిద్ధమవుతున్నారా అనేది చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల ఏడాది ముందు క్యాబినెట్‌లో మార్పులు చేర్పులు రాజకీయంగా సాధారణమే అయినా ఫలానా వారిపై వేటు పడబోతున్నట్లు వార్తలు వెలువడటం మాత్రం ఖచ్చితంగా వ్యూహాత్మకమేనని చెబుతున్నారు. నిజానికి ఏపీ క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో ఒకరిద్దరికి మాత్రమే స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం గతంలో ఉండేది. ప్రభుత్వం ఏర్పడిన తొలి క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో కొడాలి నాని వంటి వారు మాత్రమే ప్రత్యర్థులపై దూకుడుగా, స్వేచ్ఛగా మాట్లాడేవారు. గత ఏడాది పదవి కోల్పోయాక ఆ స్వేచ్ఛ ఉన్న మంత్రులు క్యాబినెట్‌లో ఒక్కరు కూడా లేకుండా పోయారు. ఏపీ క్యాబినెట్ మంత్రులు, అధికార ప్రతినిధుల్లో ఎవరు ఏమి మాట్లాడాలన్నా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి రావాల్సిందే. వారి శాఖ పరమైన వ్యవహారాలు తప్ప రాజకీయంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయాలన్నా ప్రభుత్వ మీడియా సలహాదారుడి కార్యాలయం నుంచి గ్రీన్ సిగ్నల్ లేకుండా మీడియా ముందుకు రాకూడదనే ఆంక్షలు ఉన్నాయని మంత్రులు అంగీకరిస్తారు. మంత్రులు ఎవరైనా స్వేచ్ఛగా మాట్లాడితే మరుక్షణం వారికి వార్నింగ్ వచ్చేస్తుందని గతంలో మంత్రులుగా పనిచేసిన వారు అంతర్గత సంభాషణల్లో చెప్పుకుని వాపోయేవారు. తాజాగా మళ్లీ పనితీరు ఆధారంగా మంత్రులపై వేటు అనే ప్రచారాలు కూడా వ్యూహాత్మకమేనని, ప్రభుత్వ పెద్దలకు ఏ లెక్కలు క్యాబినెట్ జాబితాను సరి చేయాలనే ఆలోచన వచ్చినా ఎవరో ఒకరిని బలి చేయక తప్పదని చెబుతున్నారు. తాజాగా దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన పేర్లు కూడా ఈ కోవలోనే తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. వారి స్థానంలో తోట త్రిమూర్తులు, మర్రి రాజశేఖర్‌లను క్యాబినెట్‌లోకి తీసుకుంటారని ప్రచారం మొదలైంది. కమ్మ సామాజిక వర్గానికి క్యాబినెట్‌లో ప్రాధాన్యత లేకపోవడం, గోదావరి జిల్లాల్లో కాపుల్ని ప్రభావితం చేయడానికి తోట త్రిమూర్తుల్ని క్యాబినెట్‌లోకి తీసుకున్నా పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన పని లేదంటున్నారు. దాడిశెట్టి, చెల్లుబోయినతో పాటు మరొకరి కుర్చీ కిందకు కూడా నీళ్లు వస్తాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ అదృష్టవంతుడు, అదృష్టవంతురాలు ఎవరనేది ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే లోపు బయట వస్తుందంటున్నారు.

## టీడీపీలోకి కోటంరెడ్డి సోదరుడు

**నెల్లూరు:**

వైఎస్ఆర్‌సీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టీడీపీలో చేరనున్నారు. ఈ నెల 24వ తేదీన ఆయన చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరనున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలి వరకూ ఆయన వైఎస్ఆర్‌సీపీ సేవాదళ్ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే మూడు రోజుల కిందట ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చే?సతూ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీధర్ రెడ్డిని పక్కన పెట్టాలని నిర్ణయించుకున్న తర్వాత గిరిధర్‌ను ప్రోత్సహించాలని వైసీపీ అధిష్టానం అనుకుందని ప్రచారం జరిగింది. అయి తే గిరిధర్ రెడ్డి సోదరుడితో పాటే ఉండటంతో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే శ్రీధర్ రెడ్డిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే ఆయన నేరుగా టీడీపీలో చేరే అవకాశం ఉండేది. ఆయన సిట్టింగ్ ఎమ్మెల్యే కాబట్టి ఆయన పార్టీ మారితే అనర్హతా వేటు వేస్తారు. సస్పెండ్ చేస్తే ఆ సమస్య ఉండదు. గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే కాదు కాబట్టి ఆయన టీడీపీలో చేరడానికి ఏ సమస్యా ఉండదు. అందుకే ముందు జాగ్రత్తగా గిరిధర్ రెడ్డిని టీడీపీలో చేరుస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీ లో చేరిన టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు నలుగురు ఇదే ఫాలో అయ్యారు. వారి కుటుంబసభ్యులకు వైఎస్ఆర్‌సీపీ కండువా కప్పించారు కానీ.. తాము మాత్రం అధికారికంగా పార్టీలో చేరలేదు. కానీ వారి నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సీపీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితునిగా పేరు పొందిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని.. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదన్న కారణంగా అసంతృప్తి కి గురయ్యారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 4 ఏళ్లు సమస్యల పరిష్కారం కోసం తిరిగి తిరిగి విసిగిపోయే గళం వినిపిస్తున్నానని.. మైకు ఇచ్చే వరకూ అసెంబ్లీలో మైక్ అడుగుతూనే ఉంటానని స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలిపారు. దీంతో ఆయనను ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. వైసీపీకి దూరం జరిగినప్పుడే 2024 ఎన్నికల్లో తాను తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇదే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని కోటంరెడ్డి ప్రకటించారు. అయితే ఆయన ఇప్పటికీ అధికారికంగా చేరలేదు. ఆ పార్టీ నేతలను కలవలేదు. కానీ నెల్లూరు సమస్యలపై మాత్రం పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తర్వాత కూడా ధర్నాలకు ప్లాన్ చేసుకుంటున్నారు.

# సిక్కోలు వైసీపీలో లుకలుకలు

**శ్రీకాకుళం:**

శ్రీకాకుళం స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావు విజయం సాధించారు. స్థానిక సంస్థలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 776 ఓటర్లు ఉన్నారు. వీరిలో శ్రీకాకుళం రెవిన్యూ డివిజనులో 233 మంది, పాలకొండలో 149 మంది, టెక్కలిలో 161 మంది, పలాస రెవిన్యూ డివిజనులో 209 మంది మొత్తంగా 752 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో వైకాపా అభ్యర్థి నర్తు రామారావుకు 632 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆనెపు రామకృష్ణకు 108 ఓట్లు వచ్చాయి. పదకొండు ఓట్లు చెల్లలేదు. దీంతో వైకాపా అభ్యర్థి నర్తు రామారావు విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఫారంను అందచేశారు. వైఎస్ఆర్‌సీపీ ఓట్లు కొన్ని చీలి ఇండిపెండెంట్ అభ్యర్థికి పడ్డాయి. సంఖ్యాపరంగా అధికార వైకాపా అభ్యర్థి విజయం సాధించినప్పటికీ ఆ పార్టీకి మాత్రం ఇదే నైతిక ఓటమేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సామాజికవర్గం కోణంలో బరిలో నిలిచిన ఆనెపు రామకృష్ణకు తెలుగుదేశం మద్దతు ప్రకటించినా ఆ పార్టీ ఓట్లు పూర్తి స్థాయిలో ఆయనకు బదిలీ కాలేదు. తమ స్థానిక రాజకీయ ప్రయోజనాలకోసం ఇండిపెండెంట్కు చివర్లో హ్యాండిచ్చారు. ఆమదాలవలస వంటి పలు నియోజకవర్గాల టీడీపీ స్థానిక ప్రతినిధులతో పాటు ఎక్స్ ఆఫీషియో ఓటహక్కు కలిగి ఉన్న రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, శ్రీకాకుళం ఎంపీ, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే వంటి వారు కూడా ఓటింగ్ కు గైర్హాజరయ్యారు. తెలుగుదేశానికి ఉన్న 86 ఓట్లలో ఇవన్నీ తీసేస్తే స్వతంత్ర అభ్యర్థికి ఆ 86 కంటే ఇంకా తక్కువే ఓట్లు పడాలి. కానీ 108 ఓట్లు వచ్చాయంటే అవన్నీ కచ్చితంగా అధికార వైకాపాకు చెందినవేనని అంటున్నారు. తెలుగుదేశం శిబిరం లెక్కల ప్రకారం ఎచ్చెర్లలో వంద శాతం, పాతపట్నం పాక్షికంగా, పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన టీడీపీ నేతలు ఓటేయడం ద్వారా ఇండిపెండెంట్ అభ్యర్థికి 108 పోలయ్యాయని భావిస్తున్నారు. ఎచ్చెర్లలో కళా వెంకటరావు తనయుడు రామ్మల్లిక్ నాయుడు తమ ఎంపీటీసీలను దగ్గరుండి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓట్లు వేయించారు. పాతపట్నంలో కలమట రమణ తనయుడు సాగర్ కూడా ఇదే పని చేశారు. పలాస-కాశీబుగ్గ మున్సి పాలిటీలో వజ్జ బాబూరావు నేతృత్వంలో టీడీపీ కౌన్సిలర్లు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసినట్లు భావిస్తున్నారు. ఇవి పోను కాపు సామాజికవర్గం నేతలు అధిక శాతం ఉన్నచోట వైకాపా స్థానిక నేతలు కూడా ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓటేసినట్లు సమాచారం. వాస్తవానికి ఇండిపెండెంట్గా ఆనెపు రామకృష్ణ బరిలో దిగినప్పుడు అధికార పార్టీ నుంచి దాదాపు కోటి రూపాయల వరకు ఆఫర్ వచ్చింది. నామినేషన్ విత్ డ్రా చేసుకుంటే తమ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందన్న ఆశతో న్న అధికార పార్టీ నేతలు కాపు నాయకులతో పెద్ద ఎత్తున రాయబారాలు నడిపారు. కానీ ఆనెపు రామకృష్ణ తలొగ్గలేదు. పైగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడే స్వయంగా ఫోన్ చేసి తమ మద్దతు ఉంటుందని రామకృష్ణకు భరోసా ఇచ్చారు. తెలుగు దేశం సీనియర్ల అంచనా ప్రకారం ఆనెపు రామకృష్ణకు పడిన 108 ఓట్లలో అధిక శాతం వైకాపా నుంచి వచ్చినవే. ఆమదాల వలస నియోజకవర్గ టీడీపీ ఎంపీటీసీలను పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవి దూరంగా ఉంచారు. దీంతో వారెవరూ పోలింగ్ బూత్ల ఛాయలకే వెళ్లలేదు. వారే ఓటేస్తే ఇండిపెండెంట్ అభ్యర్థికి మరో 16 ఓట్లు ఎక్కువ వచ్చి ఉండేవి. అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అయితే ఏకంగా జిల్లాకు దూరంగా ఉండిపోయారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఓటేశారు తప్ప స్థానిక ఎమ్మెల్సీకి ఉన్న ఓటుహక్కును వినియోగించుకోలేదు తమ్మినేని సీతారాంను వ్యతిరేకించి ఇండిపెండెంట్ అభ్యర్థి ఆనెపు రామకృష్ణ తెలుగుదేశం కోసం పని చేస్తుంటే.. అదే తమ్మినేని సీతారాము "ప్రత్యర్థిగా ఉన్న కూన రవికుమార్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించకపోవడానికి కారణాలు ఏమై ఉంటాయో తెలుసుకోవాలని చంద్రబాబుకు లేఖ రాయాలని జిల్లా నేతలు భావిస్తున్నారు. తెలుగుదేశం ఓట్లు పోనూ మిగిలినవి నర్తు రామారావుకు పడాల్సి ఉండగా, తిరిగి వైకాపా ఓట్లే ఇండిపెండెంట్ అభ్యర్థికి పడటంపై ఇప్పుడు వైకాపాలోనూ అంతర్మథనం సాగుతోంది. మెజార్టీ ఓట్లు నర్తు రామారావుకే పడినప్పటికీ వైకాపా ఓట్లలో కొన్ని ఇండిపెండెంట్ అభ్యర్థికి పడటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. నర్తు రామారావు గెలుపు సాధారణమే అయినప్పటికీ అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా, ఆఫర్ను తిరస్కరించి మరీ అధికార పార్టీ ఓటును కొంతవరకు చీల్చగలిగిన ఇండిపెండెంట్ అభ్యర్థిదే నైతిక విజయమన్న చర్చ జరుగుతోంది.

## మరో రెండు రోజుల పాటు వానలు

**హైదరాబాద్:**

పశ్చిమ బెంగాల్ నుంచి జార్ఖండ్ మీదుగా ఛత్తీస్‌గఢ్ ఒడిశా వరకు ఒక ద్రోణి కొనసాగుతోందని, దీని ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లో మరో నాలుగు రోజులపాటు వర్షాలకు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వానలు, మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోనూ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఉత్తర ? దక్షిణ ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు కురుస్తున్నాయి. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి రాష్ట్రంలో పశ్చిమ దిశగా వీస్తున్న గాలుల ద్రోణి బలపడింది నిజామాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, వరంగల్, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, హన్మకొండ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతో పాటు పలుచోట్ల వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురుస్తాయని తెలిపింది. మార్చి 18నములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పశ్చిమ బెంగాల్ నుంచి ఝార్ఖండ్ మీదుగా ఒడిశా వరకు ఒక ద్రోణి, ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకణ్ తీరం వరకూ మరో ద్రోణి ఆవరించిన ప్రభావంతో బంగాళాఖాతం నుంచి రాష్ట్రం వైపు తేమ గాలులు వీస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ వైపు వీటి ప్రభావం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై కనిపించింది. ఈ నేపథ్యంలో వచ్చే రెండు రోజులు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ముఖ్యంగా విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, బాపట్ల, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో ఈ నెల 18న అనేక చోట్ల భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఢిల్లీలోని భారత వాతావరణ విభాగం సమాచారం ప్రకారం.. ఉత్తర భారతదేశంలోని వాతావరణంలో విపరీతమైన మార్పు వచ్చింది. ఈ ఏడాది సమయానికి ముందే ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమైంది. ఫిబ్రవరిలోనే అధిక ఉష్ణోగ్రతల బలమైన ప్రభావం కనిపించింది. తాజాగా పాకిస్తాన్‌లో ఏర్పడిన తుపాను ప్రసరణ కారణంగా, దేశంలోని ఉత్తరాది రాష్ట్రాల వాతావరణంలో మార్పు వచ్చింది. దీంతో ఈ ప్రాంతాల్లో మార్చి నెలలోనే వర్షాలు, వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# ఉగాదికి సామూహిక గృహాల లేనట్టేనా

**శ్రీకాకుళం:**

సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కార్యక్రమం ఒకసారి వాయిదా పడింది. తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్ష్యల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించుకుంది. గతేడాది డిసెంబర్ 21న వీటిలో సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టాలని తొలుత అనుకుంది. అప్పటికి లక్ష్యంలో 39.32 శాతం ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. దీంతో, గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. ఉగాది నాటికైనా ఇవి పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించింది. ఈ నెల 22న ఉగాది నేపథ్యంలో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఆ మరుసటి రోజు ఎమ్మెల్యే కోటాలో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 25వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. దీంతో, అప్పటివరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఈ నేపథ్యంలో గృహ ప్రవేశాల కార్యక్రమం వాయిదా పడొచ్చన్న చర్చ సాగుతోంది. మరోవైపు ఈ కార్యక్రమంపై ఎక్కడా ఎటువంటి కదలికా కనిపించడం లేదు. లక్ష్యాల పూర్తి, కార్యక్రమం రూపకల్పనపై ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు ఎటువంటి ఆదేశాలూ రాలేదు. మరో వారం రోజులే మిగిలి ఉండడం, సామూహిక ప్రవేశాలపై అధికార యంత్రాంగాన్ని సంసిద్ధత చేసే పని ఇప్పటివరకు జరగకపోవడంతో మళ్లీ వాయిదా పడినట్లుగా అంతా భావిస్తున్నారు. నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు (ఎన్‌పిఐ) పథకంలో భాగంగా ప్రభుత్వం 16,60,171 ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో ఐదు లక్షల ఇళ్లను 2022 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుంది. గత డిసెంబర్ 15 నాటికి 1,96,595 ఇళ్లు (39.32 శాతం) మాత్రమే పూర్తయ్యాయి. లక్ష్యం సగం కూడా పూర్తి కాకపోవడంతో గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ఉగాది నాటికైనా పూర్తి స్థాయిలో గృహాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మంగళవారం నాటికి 3,07,214 (లక్ష్యంలో 62 శాతం) ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. వీటిలో ఇంకా సగం ఇళ్లకు విద్యుత్తు సౌకర్యం, తాగునీటి సౌకర్యం పెండింగ్‌లో ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 33,241 మందితో సామూహిక గృహ ప్రవేశాలు చేయించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 22,032 ఇళు మాత్రమే పూర్తయ్యాయి. వాటిలో సుమారు 11 వేల ఇళ్లకు మాత్రమే విద్యుత్తు సౌకర్యం, సుమారు పది వేల ఇళ్లకు మాత్రమే తాగునీటి సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలో పది జిల్లాల్లో 50 శాతంలోపే ఇళ్లు పూర్తయ్యాయి. వాటిలో అనంతపురం, పల్నాడు, వైఎస్ఆర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,814 ఇళ్లకుగానూ రెండు ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1.80 లక్షలు ఏ మాత్రమూ సరిపోకపోవడంతో లబ్ధిదారులు ముందుకు రాలేదు. జిల్లా సమీక్షా సమావేశాల్లో మంత్రులు సైతం ఇంటి నిర్మాణ ఖర్చును పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. నివాస యోగ్యంలేని చోట ఇళ్ల స్థలాలు ఇవ్వడం వంటి కారణాలతో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. ఇళ్లు నిర్మించకపోతే పట్టాలు వెనక్కి తీసుకుంటామని అధికారులు, గ్రామ/వార్డు వలంటీర్లు ఒత్తిడి చేయడంతో అయిష్టంగా కొందరు ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,200 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకోవడం కూడా గృహ నిర్మాణాలు నత్తకడనక సాగడానికి కారణం ఉంది.

## పంచాయతీరాజ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లఅన్నదాన కార్యక్రమం

**నంద్యాల**

నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ గ్రామ పొలిమేర నందు ఉగాది పండగ పురస్కరించుకొని శ్రీమల్లికార్జున స్వామిదైవదర్శనమునం కోసము పాదయాత్రగా వెళుతున్న, భక్తులందరికీ మధ్యాహ్నము, రాత్రి ప్రతిదినము అన్నదాన కార్యక్రమం 13 నుండి18 తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మాకు ఆశీర్వదించ వలసిందిగా కోరడమైనది. అలాగే అన్నదాన కార్యక్రమంలో బ్రాహ్మణ కొట్కూర్( పీహెచ్ సీ) వారు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. దీనితోపాటు బ్రాహ్మణ కొట్కూరు యువత భక్తులందరికీ, మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని గత మూడు దినములుగా, ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ (రిజ్వాన్ భాషా) శేషన్న, పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎం. కుమార్, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తలారి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన అధికారులు

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లాలో వడగళ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించారు. జహీరాబాద్, కోహిర్ మండలాల్లో నిన్న సాయంత్రం కుండపోతగా కురిసిన రాళ్ల వానతో తీవ్రంగా దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీత, జహీరాబాద్ ఏడిఏ భిక్షపతి సందర్శించారు. కోహీర్ మండలం బడంపేట్, మునియార్ పల్లి, సజ్జాపూర్ తో పాటు జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్ గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ప్రధానంగా మొక్కజొన్న, బొప్పాయి, పుచ్చకాయ, ఉల్లి, మామిడి, చెరుకు పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు గుర్తించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## నట్టేటముంచిన అకాల వర్షం

**మహబూబ్ నగర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అకాల వర్షం రైతులను నట్టేట ముంచింది. గురువారం ఒకసారిగా అకస్మాత్తుగా వర్షం కురవడంతో మార్కెట్ యార్డ్ లో వేరుశెనగ పూర్తిగా తడిసి పోయింది. గద్వాల జోగులాంబ జిల్లాలో అయితే వర్షపు నీరుకు వేరుశనగ కొట్టుకపోయింది. గద్వాల జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులు తీసుకోవచ్చిన వేరుశనగ అకాల వర్షానికి తడిచి అపార నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. తెలుగు రాష్ట్రాల్లో అయిదు రోజుల పాటు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా మార్కెట్ యార్డ్ అధికారులు, పాలకులు స్పందించకపోవడం తో వారి నిర్లక్ష్యంతో పంట నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. అధికారులు సకాలంలో చర్యల తీసుకున్నట్లు అయితే వేరుశనగ నష్టం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పోయిన పంటకురాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

## భారీ వర్షంతో అల్లాడిపోతున్న రైతులు

**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట నియోజకవర్గం లోని రామచంద్రన్నపేట గ్రామంలో గురువారం త్రి కురిసిన భారీ వర్షానికి మిర్చి రైతులు విలవిలాడిపోయారు. కళ్ళల్లో ఆరబోసిన మిర్చి పూర్తిగా వర్షంతో తడిసి నీటి ముద్దైపోయింది. పంట చేతికి వచ్చిన సమయంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి తీవ్ర నష్టపోయామని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చికి మంచి ధర పలికిన సమయంలో భారీ వర్షంతో రైతులను వెన్ను విరిచింది. రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు.

## నడిరోడ్డు మీద నరికేసాడు

**కాకినాడ**

కాకినాడలో జిల్లా పరిషత్ సెంటర్ వద్ద కానిస్టేబుల్ హత్య అనే వార్త లో పూర్తి నిజం లేదని కాకినాడ డిఎస్పీ మురళీకృష్ణరెడ్డి అన్నారు. జరిగిన ఘటనపై అయన వివరణ ఇచ్చారు. శుక్రవారంఉదయం రోడ్డు పక్కన వ్యన్ పై కొబ్బరి బొండాలు అమ్ముతున్న పెంటా వెంకట దుర్గాప్రసాద్ దగ్గరకు తన విధుల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. చిన్నారావు అక్కడి వెళ్లారు. వ్యాన్ రికార్డులు, వ్యాన్ ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వివరాలు గురించి అడిగారు. ఆ సమయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ముందుగా తిట్టుకున్నారు. ఆవేశానికి లోనైన కొబ్బరి బొండాలు వ్యాపారి కొబ్బరి బోండాల కత్తితో అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావును నరికాడు. ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. నిందితుడిని అదుపులో తీసుకున్నారు. తీవ్ర గాయాలపాలయిన అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావును కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం తరలించామని అయన అన్నారు.

## పంట నష్టం పరిశీలించిన మంత్రి

**వికారాబాద్**

ముఖ్యమంత్రి కేసీఆర్రి ఆదేశాలమేరకు అకాలవర్షం, వడగళ్ల వానతో జరిగిన పంట నష్టాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుండి హెలికాప్టర్ లో అయన వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. అయన వెంట విద్యా శాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు తదితరులు వున్నారు.

## ఏవిఎన్ రెడ్డికి బండి సంజయ్ శుభాకాంక్షలు

**హైదరాబాద్**

ఎమ్మెల్సీ గా విజయం సాధించిన విద్యావేత్త, మేధావి ఏవీఎన్ రెడ్డి కి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు. రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రజాస్వామిక పాలనపై ఉపాధ్యాయ మహాశయులు అద్భుతమైన తీర్పు ఇచ్చినందుకు ధన్యవాదములని అన్నారు.

## బీజేపీ కి మద్దతిచ్చిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు-ఎంపి డాక్టర్ లక్ష్మణ్

**న్యూఢిల్లీ**

కేసీఆర్ సర్కారుకు ఉపాధ్యాయులు చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారని బీజేపీ రాజ్యసభ సభ్యులు , పార్లమెంటరీ బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బీఆర్ఎస్, కమ్యూనిస్టుల అసహజ కలయికను తిప్పికొట్టారని, తెలంగాణ సమాజంలో కేసీఆర్ సర్కారుకు వ్యతిరేకతకు ఈ ఫలితాలు నిదర్శనం అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల కేసీఆర్ సర్కారు నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాయని కనుమరుగవుతోన్న కమ్యూనిస్టులు ఉనికి కోసం కేసీఆర్ కు మద్దతునిచ్చి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయారని, కమ్యూనిస్టు లను తెలంగాణ సమాజం వెలేసిందన్నారు. 317 ఊ తో పాటు ఉపాధ్యాయుల ను కేసీఆర్ సర్కారు రాచి రంపాన పెట్టిందని దుయ్యబట్టారు. తెలంగాణ సమాజం కేసీఆర్ సర్కారును కూల్చడానికి సిద్ధంగా ఉన్నారని ఈ ఫలితాలు అందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ పోరాటాలు కొనసాగుతాయని , నిరంకుశ కేసీఆర్ సర్కారును కూల్చి మోడీ నేతృత్వంలో డబల్ ఇంజిన్ సర్కారు తీసుకురావడం ఖాయమని డాక్టర్ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

# పెద్దాపురంలో తాంబూలాలు ఇచ్చేశారా...

**కాకినాడ:**

ఏపీలో ఎన్నికలకు ఏడాదికి ముందే వైసీపీ, టీడీపీ అభ్యర్థులకు క్లారిటీ ఇచ్చిన నియోజకవర్గం. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప. ఆయన టీడీపీ నేత. అధికారపార్టీ వైసీపీకి పెద్దాపురం ఇంఛార్జ్‌గా ఉన్నారు దవులూరి దొరబాబు. ఇద్దరూ ఒకే సామాజికవర్గం. సొంత సెగ్మెంట్ కాకపోయినా.. టీడీపీ అధిష్ఠానం నిర్ణయంతో పెద్దాపురంలో పోటీ చేసి రెండుసార్లు గెలిచారు చినరాజప్ప. ముచ్చటగా మూడోసారి ఆయనే అభ్యర్థి అని ఇటీవలే జిల్లాకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించేశారు. చంద్రబాబు అలా అన్నారో లేదో ఆ ప్రకటనకు అంతే స్థాయిలో వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. ఇప్పుడు వైసీపీ ఇంఛార్జ్ దొరబాబు వంతు వచ్చింది. దీంతో అభ్యర్థుల విషయంలో క్లారిటీ వచ్చినా పెద్దాపురం రానున్న రోజుల్లో పెద్ద పంచాయితీకే వేదిక అవుతుందని అనుకుంటున్నారు. చినరాజప్పను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించిన రెండు వారాల వ్యవధిలోనే వైసీపీ నుంచి కూడా ఆ పార్టీ కోఆర్డినేటర్ ఎంపీ మిథున్‌రెడ్డి ఓ ప్రకటన చేశారు. పెద్దాపురం అభ్యర్థి విషయంలో సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న పేర్లు కరెక్ట్ కాదని.. ఇక్కడ అధికారపార్టీ నుంచి పోటీ చేసేది ఇంఛార్జ్ దొరబాబేనని మిథున్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి తోట వాణి పోటీ చేసి ఓడిపోయారు. ఆమె భర్త మాజీ మంత్రి తోట నరసింహం. తోట దంపతుల్లో ఎవరో ఒకరు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని అనుకున్నా.. మొన్నటి ఓటమి తర్వాత సైలెంట్ అయ్యారు. దాంతో అమెరికా నుంచి వచ్చిన దొరబాబుకు పార్టీ పగ్గాలు ఇచ్చారు. 2009లోనే పీఆర్పీ, 2014లో టీడీపీ టికెట్ కోసం ప్రయత్నించి.. చివరకు 2019లో వైసీపీలో చేరారు దొరబాబు. అప్పుడు కూడా టికెట్ ఆశించినా వైసీపీలో వర్కవుట్ కాలేదు. వైసీపీ నుంచి దొరబాబుతోపాటు మరికొందరి పేర్లు చర్చల్లోకి వచ్చాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేదా ఆయన కుమారుడు.. వీరిద్దరూ కాకపోతే 2014లో పోటీ చేసిన తోట సుబ్బారావు నాయుడు రేస్‌లో ఉండొచ్చని ప్రచారం సాగింది. ఇప్పుడు ఎంపీ మిథున్‌రెడ్డి ప్రకటనతో టికెట్ ఆశించిన నేతలు దొరబాబుకు ఎన్నికల్లో సహకరిస్తారా? తోట దంపతులు మళ్లీ యాక్టివ్ అయితే.. వారి విషయంలో పార్టీ ఏం చేస్తుంది అనేది ప్రశ్నలుగా ఉన్నాయి. టీడీపీలో చినరాజప్ప పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. ఆయన అభ్యర్థిత్వాన్ని పెద్దాపురంలో టీడీపీలోని గుణ్ణం చంద్రమౌళి, బొడ్డు వెంకటరమణ చౌదిరి వ్యతిరేకిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు ఎదుటే చినరాజప్ప వద్దని నినాదలు చేసింది వీళ్ల వర్గానికి చెందిన వారేనని చెబుతున్నారు. మొత్తానికి రెండు ప్రధాన పార్టీల శిబిరాల్లో పైకి చెప్పకపోయినా ఓ విధమైన అలజడి మొదలైంది. తమనే అభ్యర్థులుగా ప్రకటించడంతో చిన రాజప్ప, దొరబాబు సంతోషంగా ఉన్నా.. ఆశావహులు.. అసంతృప్త నేతలు ఏం చేస్తారనేది ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

# దిశ మార్చుకుంటున్న అలలు

**కాకినాడ:**

తూర్పు తీరాన ఉన్న హోప్ ఐలాండ్‌కు భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందా? అంటే అవుననే అంటున్నారు పర్యావరణ వేత్తలు. కాకినాడ సీ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సముద్రంలో తరచూ జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు వల్ల ప్రమాదం పొంచి ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలలు దిశమార్చుకుంటున్నాయని, తీరం కోతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడలో 200 ఏళ్ల క్రితం సహజ సిద్ధంగా హోప్ ఐలాండ్ ఏర్పడింది. గోదావరి నదీపాయల్లో యానాం సమీపంలో ఒక పాయ కలుస్తుంది. మరో పాయ కాకినాడ సమీపంలో ఉన్న కోరంగి మడ అడవుల్లోంచి సముద్రంలోకి వెళ్తుంది. ఈ నదీపాయ నుంచి కొట్టుకొచ్చిన మట్టి దిబ్బగా ఏర్పడింది. అలా కాలక్రమంలో కొన్నేళ్లకు ఏర్పడిన దిబ్బే హోప్ ఐలాండ్. సుమారు 2,500 ఎకరాల్లో 16 కిలోమీటర్ల పొడవు, 500 మీటర్ల వెడల్పున ఇది విస్తరించి ఉంది. ఇది కాకినాడ నగరానికి రక్షణ కవచంలా ఉంది. తుపాను, ప్రకృతి విపత్తుల నుంచి కాపాడుతోంది. ఈ దీవిలో మడ అడవులు ఉండటంతో దీనిని వైల్డ్ లైఫ్ ఫారెస్టు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. 16 కిలోమీటర్ల పొడవు గల ఐలాండ్ దక్షిణ భాగాన సన్నగా మొదలయ్యి, ఉత్తరం వైపు క్రమంగా వెడల్పు పెరుగుతూ వస్తుంది. దీంతో కాకినాడ పోర్టుకు నౌకల రాకపోకలకు ఆటంకం ఏర్పడడంతో కాకినాడ సీ పోర్ట్స్ అధికారులు నిత్యం డ్రెడ్జింగ్ చేపడుతూ ఉంటారు. గోదావరి నుంచి వచ్చే ఇసుక కారణంగా ఐలాండ్ విస్తీర్ణం పెరుగుతూ ఉంటుంది. ఇది పోర్టు కార్యకలాపాలకు అడ్డంకిగా ఉంటుందనే కారణంతో సముద్ర తీరానికి, ఐలాండ్‌కి మధ్య అధికారులు ఏడాదిలో రెండు, మూడు పర్యాయాలు డ్రెడ్జింగ్ చేస్తుంటారు. ఈ డ్రెడ్జింగ్ పనులు జరిగే ప్రాంతానికి వెళ్లేందుకు ఎవ్వరికీ అనుమతులు లేవు. నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా సీపోర్టు అధికారులు ఈ పనులను కానిచ్చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లోతుగా డ్రెడ్జింగ్ చేయడం వల్ల సముద్ర కెరటాల స్వరూపం మారుతోందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. హోప్ ఐలాండ్ పశ్చిమం వైపు పరిధి పెరగకుండా డ్రెడ్జింగ్ చేస్తున్నారు. దీని వల్ల ఉప్పాడ, కొనపాపపేట గ్రామాల్లో సముద్రం కోతకు గురవుతుంది. కెరటాలు దిశ మార్చుకుని కాకినాడ-ఉప్పాడ మధ్య తీరాన్ని తాకుతున్నాయి. ఇక్కడ కెరటాల ఉధృతి కూడా ఎక్కువగా ఉంటోంది. అల్పపీడనాలు, తుపానులు వచ్చినప్పుడు రాకాసి అలలు ఎగసిపడుతూ తీరంలో కోత తీవ్రమవుతోంది. ఏటా ఉప్పాడ తీరం వద్ద పదుల సంఖ్యలో మత్స్యకారుల ఇళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఐదు దశాబ్దాల కాలంలో కిలోమీటరు మేర తీరం ముందుకు వచ్చింది. ఫలితంగా దాదాపు 1,500 ఇళ్లు, పలు దేవాలయాలు, ప్రభుత్వ భవనాలు సైతం సముద్రంలో కలిసిపోయాయని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. డ్రెడ్జింగ్ వల్ల హోప్ ఐలాండ్‌తో పాటు సమీపంలో ఉన్న తీర ప్రాంతానికి ప్రమాదం పొంచి ఉంది. దీనిపై గతంలో ఢిల్లోలోని అటవీ, పర్యావరణ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. సహజ సిద్ధంగా ఏర్పడిన ఐలాండ్‌ను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. తీర ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. డ్రెడ్జింగ్ సమస్యకు అటవీ, పర్యావరణ శాఖ అధికారులు పరిష్కారం చూపాలి.

# తెలుగు రాష్ట్రాల్లో హై స్పీడ్ ట్రైన్స్

**హైదరాబాద్:**



తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ పరుగులు పెడుతోంది. సికింద్రాబాద్ - విశాఖ మధ్య ఈ ట్రైన్ నడుస్తోంది. సికింద్రాబాద్ - తిరుపతి మధ్య మరో వందే భారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. దాంతో పాటు సికింద్రాబాద్ నుంచి పుణే వరకు మరో ట్రైన్ నడపాలని రైల్వేశాఖ యోచిస్తోంది. ఇవే కాక.. ఏపీ, తెలంగాణలోని ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు పట్టాలు ఎక్కే అవకాశాలున్నాయి. ఈ మేరకు రైల్వేశాఖ ప్రాథమిక కసరత్తును ప్రారంభించింది. హైస్పీడ్ రైలు కారిడార్‌లో రెండు ప్రతిపాదిత మార్గాలు ఉన్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ మీదుగా విశాఖపట్నం వరకు ఒక మార్గం కాగా. కర్నూలు నుంచి విజయవాడ వరకు రెండోది. ఈ కారిడార్లలో గరిష్ఠంగా 220 కిలోమీటర్ల వేగంతో హైస్పీడ్ రైలును పరుగులెత్తించాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక ఇంజినీరింగ్, ట్రాఫిక్ స్టడీ (పెట్) సర్వే మరో రెండు నెలల్లో ప్రారంభమయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ - విజయవాడ - విశాఖ రూట్ చాలా రద్దీగా ఉంటుంది. ఈ రూట్‌లో ఇప్పటికే ట్రాక్ సామర్థ్యానికి మించి ట్రైన్స్ రన్ నడుస్తున్నాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం చేరేందుకు సగటున 12 గంటల సమయం పడుతోంది. దురంతో ఎక్స్‌ప్రెస్‌లో 10.30 గంటలు సమయం పడుతుండగా.. ఇటీవల ప్రారంభించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో 8.30 గంటల సమయం పడుతోంది. ఈ కారిడార్‌లో గనుక హైస్పీడ్ ట్రైన్ అందుబాటులోకి వస్తే.. కేవలం నాలుగు గంటల్లోనే హైదరాబాద్ నుంచి వైజాగ్ చేరుకునే అవకాశం ఉంటుంది. శంషాబాద్ నుంచి హైదరాబాద్- విజయవాడ- వైజాగ్ మార్గంలో ట్రైన్ నడపాలని రైల్వే అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. తెలుగురాష్ట్రాల్లోని ప్రధాన నగరాల నుంచి నేరుగా, వేగంగా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేందుకు ఈ మార్గం ఎంచుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖకు వెళ్లేందుకు వరంగల్, ఖమ్మం మీదుగా ఒక మార్గం, నల్గొండ, గుంటూరు మీదుగా మరో రైలు మార్గం అందుబాటులో ఉన్నాయి. ఈ రెండు మార్గాల్లో ఏ మార్గం ఎంచుకుంటారనేది వేచి చూడాలి. రాయలసీమ ప్రాంతాల నుంచి విజయవాడకు రైలు ప్రయాణానికి ప్రస్తుతం ఎక్కువ సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడ నుంచి కర్నూలు వరకు మరో హైస్పీడ్ కారిడార్ కోసం రైల్వే శాఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ కారిడార్ ఓకే అయితే.. కర్నూలు నుంచి విజయవాడకు ఆపైన విశాఖపట్నం వరకు హైస్పీడ్ రైలు అందుబాటులోకి వస్తుంది. ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది. అయితే ఈ రైల్వే కారిడార్లపై ఆరు నెలల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఎమ్మెల్సీ గెలుపుపై ఈటల హర్షం

**హైదరాబాద్**

టీచర్ ఎమ్మెల్సీగా గెలిచిన ఏవిఎన్ రెడ్డికి ఈటల రాజేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గెలుపుపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏవిఎన్ రెడ్డి గెలుపుకోసం కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. కెసిఆర్ పై వ్యతిరేకత ఉంది అనడానికి ఏవిఎన్ రెడ్డి గెలుపు ప్రత్యక్ష నిదర్శనం అని ఈటల అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ గెలుపు తద్యం అని ఈటల రాజేందర్ తెలిపారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**హైదరాబాద్**

గురువారం కురిసిన చెడగొట్టు వానవల్ల ఆరు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చేముందు నష్టపోతే ఆ రైతు బాధ వర్ణనాతీతం. దీనిపై వ్యవసాయశాఖ, ముఖ్యమంత్రి స్పందించి రైతుకు భరోసా కల్పించకపోవడం బాధాకరం. కనీస సమీక్షలు లేవు. పాలన గాలికి వదిలివేసి కేవలం రాజకీయం మీదనే దృష్టి పెట్టారు. వెంటనే పంటనష్టం అంచనాలు వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఈటల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం అందిస్తున్న ఫసల్ భీమా యోజన ఉపయోగించుకోకపోవడం దురదృష్టకరం అని ఆయన అన్నారు.

## ఇంటర్ పరీక్షల తీరు తెన్నులను పరిశీలించిన ఎస్పై పురుషోత్తమ రెడ్డి

**తిరుపతి**

జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల తీరుతెన్నులను శుక్రవారం స్థానిక ఎస్పై పురుషోత్తం రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎస్పై పురుషోత్తం రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్తో కలిసి విద్యార్థులు రాస్తున్న ఇంటర్ పరీక్షలను పరిశీలించడం జరిగింది. దీంతోపాటు బయట వ్యక్తుల ప్రమేయాలు వంటివి ఉన్నాయి అంటూ పోలీస్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి మాస్కాపింగ్ ఆస్కారాలు లేకుండా బయట వ్యక్తులు పరీక్ష ప్రాంగణంలోకి రాకుండా నిఘా ఉంచాలని ఎస్పై పురుషోత్తం రెడ్డి పోలీస్ సిబ్బందికి సూచించారు

## బీజేపీ గెలుపు సంబరాలు

**హైదరాబాద్**

నా గెలుపు మీ సారథ్య ఫలితమే : టీచర్ ఎమ్మెల్సీ ఫలితాల గెలుపుపై బండి సంజయ్ ను ఉద్దేశించి ఎమ్మెల్సీగా ఎన్నికయిన ఏవీఎన్ రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన ఏవీఎన్ రెడ్డిని బండి సంజయ్ ఘనంగా సన్మానించారు. గెలుపులో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావును అభినందించారు.

బండి సంజయ్ మాట్లాడుతూ సమిష్టి కృషివల్లే ఫలితమే ఈ గెలుపు. బీజేపీ అభ్యర్థికి ఓటేసిన టీచర్లందరికీ నా సెల్యూటని అన్నారు. బీజేపీ అభ్యర్థి గెలుపుతో సంబరాలు అంబరాన్ని అంటాయి. పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. బాణా సంచా పేల్చి, బ్యాండ్ మేళాలతో డ్యాన్సులు చేస్తూ సంబురాలు చేసుకున్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో టీచర్ ఎమ్మెల్సీ గెలుపు సంబురాలు జరుపుకున్నారు.

## అవినాష్ రెడ్డిని అరెస్టు చేయొద్దని చెప్పలేం-టిఎస్ హైకోర్టు.....

**హైదరాబాద్**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో అవినాష్ రెడ్డి కి హైకోర్టు లో చుక్కెదురయింది. అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. సిబిఐ విచారణకు సహకరించాలని ఆదేశించింది. వివేక హత్య కేసు లో ఆడియో వీడియో రికార్డింగ్ చేయాలనీ సి బి ఐని ఆదేశించింది. విచారణ కుడా న్యాయవాది కి కనిపించేలా చేయాలని ఆదేశించింది. అవినాష్ రెడ్డి అరెస్ట్ చేయద్దని మేము చెప్పలేమని హైకోర్టు వ్యాఖ్యానించింది.

## కంటోన్మెంట్ ఎన్నికలు వాయిదా

**న్యూఢిల్లీ**

దేశవ్యాప్తంగా అన్ని కంటోన్మెంట్ బోర్డుల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఎన్నికల నిర్వహణపై గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసింది ఎలక్షన్ కమిషన్. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న మృతి చెందడంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. ఒక ఎమ్మెల్యే రాజీ నామా చేసినా, చనిపోయిన సమయానికి సాధారణ ఎన్నికలకు 6 నెలల కంటే ఎక్కువ సమయం ఉంటే ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. దీని ప్రకారం కంటో న్మెంట్ ఉప ఎన్నిక ఈ ఏడాది ఆగస్టు లోపు జరగాల్సి ఉంటుంది. ఏప్రిల్ 30న ఎన్నికలు నిర్వహించడానికి గతంలో నోటిఫికేషన్ వచ్చింది. కానీ తాజాగా ఎన్నికలు వాయిదా వేస్తూ ఎలక్షన్ నోటిఫికేషన్ ను కేంద్రం రద్దు చేసింది.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# కిరణ్ కుమార్ రెడ్డికి వర్గం ఎవరు...

**తిరుపతి:**

ఏపీలో బీజేపీని పైకి లేపేందుకు ఆ పార్టీ అగ్రనాయకత్వం నానా తంటాలు పడుతోంది. మొన్నటి వరకు పవన్ కల్యాణ్ వెంట తిరిగిన కమలనాథులు? ఆయన వేరే దిక్కు చూస్తుండటంతో ఇప్పుడు రూట్ మార్చారు. అనూహ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా ఛాన్స్ కొట్టేసిన కిరణ్ కుమార్ రెడ్డిపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఆయన్ను పార్టీలో చేర్చుకుని రెడ్డి యాంగిల్లో నరుక్కు రావాలనే మరో ప్రయోగానికి తెర తీస్తోంది.రాష్ట్ర విభజన తప్పదని తెలిసీ చివరి నిమిషం వరకు సీఎంగా ఉండి? చివర్లో రాజీనామా చేశారు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. లాస్ట్ బాల్ ఉంది.. లాస్ట్ బాల్ ఉంది అంటూ సమైక్యవాదులను ఊరించి ఉసూరుమనిపించిన ఘనత కిరణ్ కుమార్ రెడ్డిదే. ఆ తర్వాత సమైక్యాంధ్ర పేరుతో పార్టీ పెట్టి చెప్పు గుర్తుతో అభ్యర్థులను బరిలోకి దింపిన కిరణ్ తాను మాత్రం పోటీ చేయలేదు. కనీసం సొంత నియోజకవవర్గం పీలేరులో సొంత తమ్ముడిని కూడా ఆయన గెలిపించుకోలేకపోయారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా రాష్ట్రం మళ్లీ సమైక్యంగా ఉంటుందని నమ్మించే ప్రయత్నం చేశారు. బెర్లిన్ గోడను కూలగొట్టి తూర్పు, పశ్చిమ జర్మనీలను ఏకం చేశారని చెబుతూ.. ఆ గోడ రాయి ముక్కను తీసుకువచ్చి మరీ చూపించారు.ఆయన చెప్పిందేదీ జరగలేదు. అలాగే ఆయన పార్టీ కూడా ఇప్పుడు లేదు. చెప్పా పెట్టకుండా



ఆ పార్టీని మూసేశారు. అన్న మీద ఆశలు వదలుకున్న తమ్ముడు కూడా తమ కుటుంబానికే బద్ధ శత్రువులాంటి చంద్రబాబు దగ్గర చేరిపోయారు. కాంగ్రెస్‌కు బుద్ధిరావాలంటూ చెప్పు గుర్తుతో పార్టీ పెట్టిన కిరణ్ కుమార్ రెడ్డి.. 2018లో తిరిగి అదే కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఆయన చేరడంతో అట్టడుగుకుపోయిన కాంగ్రెస్ లేచి నిలుచుంటుందని ఆ పార్టీలో మిగిలిన వాళ్లు ఆశ పడ్డారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరారనే మాటే కానీ ఏ నాడూ పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంది లేదు.హైదరాబాద్‌లో ఉంటూ నిత్యం గోల్ఫ్ ఆడుకుంటూ కాలం గడుపుతున్న కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పుడు ఏపీ బీజేపీకి అవసరం అయినట్టున్నారు. ఆయన్ను పార్టీలో చేర్చుకోవడం ద్వారా ఏపీలో బీజేపీ విస్తరణకు ఉపయోగం ఉంటుందనే కోణంలో ఆ పార్టీ ఆలోచన చేస్తోందట. ఏపీలో పార్టీని పైకి లేపేందుకు నానా తంటాలుపడుతున్న కమలనాధులు కొండకు వెంట్రుక వేసినట్టు ? దాదాపు 9 ఏళ్ల నుంచి రాజకీయాలకే దూరంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని నమ్ముకుంటోంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కాపులపై ఫోకస్ పెట్టింది బిజేపీ. ఆ కోణంలో మొదటి అధ్యకుడిగా కన్నా లక్ష్మీనారాయణను, ఆయన తర్వాత ఇప్పుడు సోము వీర్రాజును పెట్టింది. అయినా ఊపు కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ తో పొత్తు పెట్టుకుని పైకి ఎగబాకాలని చూసినా?. అది ఫలించేలా కనిపించకపోవడంతో ఇప్పుడు రెడ్డి యాంగిల్ లో తాజా ప్రయత్నాలు చేస్తోంది.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి చీఫ్ విప్‌గా.. ఇంకోసారి స్పీకర్‌గా.. దాదాపు మూడేళ్లకుపైగా సీఎంగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి అటు ఏపీలోగానీ.. ఇటు తెలంగాణలోగానీ సొంత వర్గమే లేదని అంటారు. వైఎస్ మరణం తర్వాత పెద్ద దిక్కుగా ఉంటారని అధిష్ఠానం సీఎంగా ఎంపిక చేసిన రోశయ్య స్థానంలో అనూహ్యంగా ముఖ్యమంత్రి అయ్యారు కిరణ్. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేకున్నా?. ఏకంగా సీఎం పదవిని ఇచ్చిన సోనియాపట్ల కృతజ్ఞత కూడా లేకుండా కాంగ్రెస్‌పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో వదిలేసి పోయారనే విమర్శలు ఎదుర్కొన్నారు కిరణ్. మరి.. కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా బీజేపీ ఏం ఆశిస్తోందో ఏమో కానీ?. ఆయన ద్వారా ఆ పార్టీ ఏం సాధిస్తోందోనన్న సందేహాలు మాత్రం అన్ని పార్టీల నేతల్లో ఉన్నాయి.

# పేపర్ లీకేజ్ రాజకీయం...

**హైదరాబాద్ :**

టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతుంది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకటైన ప్రవీణ్ కు చెందిన పెన్ డ్రైవ్ లో మూడు పేపర్లను పోలీసులు గుర్తించారు. ఏఈ పేపర్ లీకేజీ వ్యవహారంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులను ప్రవీణ్ ను విచారించారు. ప్రవీణ్ పెన్ డ్రైవ్ ఎఫ్ఎస్సీ విభాగానికి పంపించారు పోలీసులు. ఈ పెన్ డ్రైవ్ లో మూడు పేపర్లు కాపీ చేసినట్లు అధికారులు గుర్తించారు. టౌన్ ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్ సహా మరో పేపర్ కాపీ చేసినట్లు తెలుస్తోంది. పేపర్ల లీకేజీ కేసును ప్రభుత్వం సిట్ కు అప్పగించింది. సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు తెలుస్తున్నాయి. ఇప్పటికే ఏఈ ప్రశ్నాపత్రం లీక్ చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రవీణ్ పెన్ డ్రైవ్ లో అధికారులు మరో మూడు పేపర్లు గుర్తించారు. ఏఈ పేపర్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పేపర్లు, టెక్నికల్ ఆఫీసర్ పరీక్షల పేపర్లు లీక్ ఆరోపణలు వచ్చాయి. విచారణలో భాగంగా ఏఈ పేపర్ నకళ్లు ప్రధాన నిందితుడు ప్రవీణ్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడి వద్ద ఏఈ, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పేపర్లను ఉంచుకున్నాడు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పేపర్ నకళ్లు సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురుకుల ఉపాధ్యాయురాలు రేణుక అడిగినందువల్లే టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి పీఏ ప్రవీణ్, , పొరుగుసేవల ఉద్యోగి రాజశేఖర్ రెడ్డి పేపర్లు లీక్ చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. 837 అసిస్టెంట్ ఇంజినీరు పోస్టులకు మార్చి 5న జరిగిన పరీక్ష ప్రశ్నపత్రం లీకైందన్న సమాచారంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. తొలుత మార్చి 12న నిర్వహించాల్సిన టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్ సీర్(టీపీబీవో) పరీక్ష ప్రశ్నపత్రాలు లీకయ్యాయని భావించారు. కానీ, ఏఈ పరీక్ష ప్రశ్నపత్రాలు లీకైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు కంప్యూటర్ నుంచి కాపీ చేసిన ఫోల్డర్‌లో ఏఈ పరీక్ష ప్రశ్నపత్రాలతో పాటు భవిష్యత్తులో జరగాల్సిన పరీక్షల ప్రశ్నపత్రాలు కూడా ఉన్నట్లు తెలిసింది.ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా అసిస్టెంట్ ఇంజినీర్ రాత పరీక్షను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రద్దు చేసింది. త్వరలోనే పరీక్ష తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాల్లో మొత్తం 837 అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పోస్టులకు మార్చి 5న నిర్వహించిన రాతపరీక్ష ప్రశ్నపత్రం లీక్ కావడంతో ఈ పరీక్ష కొనసాగిస్తారా? రద్దు చేస్తారా? అని అభ్యర్థుల్లో సందేహాలు వ్యక్తమైంది. దీంతో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పరీక్షపై బుధవారం (మార్చి 15) నిర్ణయం తీసుకుంటామని టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి మార్చి 14న మీడియా సమావేశంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పరీక్షను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది తెలంగాణ పబ్లిక్ కమిషన్. టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్ష పేపర్ లీకేజీ కేసులో 9 మంది నిందితులని పోలీసులు ఇటీవల నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు. దాంతో నిందితులను చంచల్ గూడ జైలుకు పోలీసులు తరలిస్తున్నారు. ఏఈ పేపర్ లీకేజీలో ప్రధాన నిందితుడు ప్రవీణ్ వ్యవహారంలో మరో కొత్త కోణం వెలుగు చూసింది. గతంలో జరిగిన గురుకుల ప్రిన్సిపల్ పోస్టులకు సంబంధించి ఆరోపణలు వస్తున్నాయి. ఎగ్జామ్ లో క్వాలిఫై అవ్వని వారికి సైతం రీకరెక్షన్ పేరుతో పైరవీలు చేసి జాబ్స్ ఇప్పించాడని సరికొత్త ఆరోపణలు వస్తున్నాయి. లెక్చరర్‌గా పని చేయాలన్న నిబంధనలను పక్కనపెట్టి, పలువురు మహిళలకు ఫేక్ ఐడీ కార్డులు క్రియేట్ చేశాడని కొత్త కోణం వెలుగుచూసింది.

# ఎవ్వరికి పట్టని మారుమూల గ్రామాలు

**హైదరాబాద్ :**

మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఆ గ్రామ పంచాయతీ సమస్యల కోరల్లో చిక్కుకుని అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. తాండూరు పట్టణానికి 18 కిలోమీటర్ల దూరం ఉంది. మండలంలోని ఉద్దాండాపూర్ పంచాయతీలో సుమారు 1,400 మందికి పైగా జనాభా ఉంది. కనీసం సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు సమస్యలు వంటివి కోకొల్లలుగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం అభివృద్ధి చెందుతాయని ఆశించిన ఆశ నిరాశగానే మిగిలి ఉంది. నాలుగేళ్లలో పాలకులకు ఒక్క రూపాయి నిధులు కూడా ఈ గ్రామానికి మంజూరు కాకపోవడంతోనే అభివృద్ధికి నోచుకోలేదు. కొద్దిపాటి వర్షమొచ్చినా బురదమయై అంతర్గత రోడ్లపై నీరు ప్రవహించడంతో చిన్నపాటి కుంటలను తలపిస్తున్నాయి. మట్టిరోడ్లు కావడంతో వీధులు అధ్వానంగా తయారయ్యాయి. కనీసం మురుగుకాల్వలు కూడా లేకపోవడంతో ఇండ్లలోనే నీరంతా రోడ్లపైకి వస్తుంది.గుంతల్లో నీరు చేరడం వల్ల దోమలు వృద్ధి చెందుతున్నాయి. వీధుల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తే పట్టించుకున్న పాపాన పోవడంలేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. 4 ఏళ్ల నుండి చిల్లీ గవ్వ లేదు. ఏమాత్రం నిధులు మంజూరు కాకపోవడంతో అభివద్ధి పనులకు వెనకడుగు



వేస్తున్నారు. పంచాయతీ ఖాతాలో రూ. 75 వేయి ఉన్న నిధులతో కరెంటు బిల్లులు చెల్లించేందుకు, కార్మికులకు వేదాలు, ట్రాక్టర్ మెంటనేస్, ఇతర అవసరాలకు వినియోగించుకున్నారు. పంచాయతీలో ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. ఎంపీ, జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎన్ఆర్ఈజీఎస్ ల నుంచి నాలుగేళ్లలో చిల్లీ గవ్వ నిధులు రాలేదు. సర్పంచిగా ఎన్నికైన నుండి పనులు కూడా చేపట్టారు. నిధులపై మాట్లాడితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్లు భావిస్తారని సర్పంచ్ మౌనంగా ఉంటున్నారు. మంచినీటి పథకాలకు సంబంధించి మోటార్ల రిపేరు వంటి పనులు చేపట్టి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ప్రస్తుతం ఎలాంటి అభివద్ధి పనులు జరగడం లేదు. సర్పంచ్ నిధులు లేక ఖాళీగా ఉన్నారు.ఓట్ల కోసం కిలో మీటర్ల దూరం కాలి నడకన, వాగులు వంకలు దాటి వెళ్లి మారుమూల ప్రాంతాల గ్రామాల ప్రజలను ఓట్లు అడిగే నేతలు అదే గ్రామ ప్రజలకు సమస్యలు వస్తే మాత్రం కనీసం పట్టించుకోవడం లేదు. తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునీతా రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి ల ఎన్ఆర్ఈజీఎస్ నుంచి కూడా చిల్లీ గవ్వ నిధులను మంజూరు చేయకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి నిదర్శనమని గొప్పలు చెప్పుకుని పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. గ్రామంలో అంతర్గ రోడ్లు, డ్రైనేజీ లేకపోవ డంతో పారిశుద్ధ్యం లోపిస్తుంది. వర్షా కాలంలో ఇంటి నుంచి కాలు బయట పెట్టలేకపోతున్నా. చాలా ఇబ్బందిగా మారింది. ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చిన నాయకులు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీలిచ్చారు. ఇప్పటివరకు ఒక రోడ్డు గానీ డ్రైనేజీ గానీ నిర్మించలేదు.

# అగ్ని ప్రమాదం బాధితులను ఆదుకోవాలి

**ఆర్మూరు :**

సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్ లో అగ్ని ప్రమాదంపై టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసారు. అగ్నిప్రమాదంలో యువతి యువకులు మృత్యువాత పడడం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. మృతులు 22 ఏళ్ల వయస్సు వారు ఉన్నారని, వారికి ఎంతో గొప్ప భవిష్యత్ ఉన్న యువత ఇలా మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలా వరస అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల సికింద్రాబాద్ లో వరసగా సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వం సరైన విచారణ, నివారణ చర్యలు తిసు కోవడం లేదు. దక్కన్ మాల్ లో జరిగిన సంఘటన మరువక ముందే మరో దారుణం జరిగిందని అన్నారు.విశ్వ నగరం అంటూ కేటీఆర్ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజల కనీస భద్రత కల్పించడంలేదు. కుక్కలు ఒక పసివాన్ని పీక్కుతిని చంపేసాయి.. ఇప్పుడు అగ్ని ప్రమాదం ఆరుగురిని పొట్టన పెట్టుకుంది. పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన భద్రత చర్యలు తీసుకోవాలి.. భవిష్యత్ లో ఎలాంటి సంఘటనలు జరగకుండా అన్ని రకాలుగా పరిశీలన చేసి చర్యలు చేపట్టాలి. మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని అన్నారు.అధిక వర్షాలు పడడంతో రైతులకు అపార నష్టంగురువారం అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షాలు, వడగాళ్ల తో ప్రధానంగా రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పంటలు, పండ్ల, పూల తోటలు భారీగా దెబ్బ తిన్నాయి.. రంగారెడ్డి జిల్లాలో పండ్లు, పూలు, కూరగాయల పంటలు భారీగా నష్టపోయాయి. పంట నష్టాలు అంచనా వేసి రైతులను ఆదుకోవాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# మంచిర్యాలలో ఇద్దరు అమ్మాయిల పెళ్లి...

**అదిలాబాద్:**

మంచిర్యాల జిల్లాలో వింత ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు అమ్మాయిలు (వీరిలో ఒకరు ట్రాన్స్‌జెండర్) ప్రేమించుకున్నారు. వారు పెళ్ళి చేసుకోవాలని అనుకున్నారు. ఇంతలో తీవ్ర విషాదం నెలకొని ఉంది. వారు ఇద్దరూ ఓ నిర్మానుష్య ప్రదేశంలో అపస్మారక స్థితి పడి ఉండడాన్ని స్థానికులు గమనించారు. చివరికి ఇద్దరిలో ఒకరు మృతి చెందారు. మరొకరు చావు బతుకుల మధ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ అనుమానాస్పద మృతి కేసు బుధవారం వెలుగులోకి వచ్చింది. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.స్థానిక పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కొద్ది రోజులుగా కలిసి వీరు ఒకే గదిలో ఉంటున్నారు. ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో కనిపించారు. దీనిపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ నిర్వహిస్తున్నారు. అంజలి, మహేశ్వరి (ట్రాన్స్‌జెండర్) అనే అమ్మాయిలు ఇద్దరూ దూరపు బంధువులు. వీరి రెండు కుటుంబాలకు చాలా దూరపు బంధుత్వం ఉంది. అప్పుడప్పుడు చుట్టరికంగా కలుసుకొనే వీరు ఇద్దరూ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెండ్లి కూడా చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఇద్దరిలో మహేశ్వరి ట్రాన్స్ జెండర్. పెండ్లి చేసుకోవాలనుకున్న వీరు కొద్ది రోజులుగా ప్రత్యేకంగా కలిసి ఉంటున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో ఒక రూం అద్దెకు తీసుకుని సహ జీవనం చేస్తున్నారు. కానీ, ఏమైందో తెలియదు కానీ, వీరిద్దరు స్పృహ తప్పిన స్థితిలో పాదచారులకి కనిపించారు. స్థానిక రామకృష్ణా పూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో అపస్మారక స్థితిలో కనిపించారు. తీవ్ర గాయాలతో ఉన్న యువతి అంజలి, ట్రాన్స్‌జెండర్ మహేశ్వరిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో అంజలి మృతి చెందింది. ట్రాన్స్‌జెండర్ అయిన మహేశ్వరి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతోంది. ఈ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తమ ప్రేమ పెళ్లి వరకూ వెళ్లడానికి వీలు పడడం లేదని వీరిద్దరూ గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నారా? లేక ఎవరైనా హత్యా ప్రయత్నం చేశారా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. అంజలి మృతిపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే, అంజలిని గొంతు కోసి హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇటీవల అంజలి, మహేశ్వరితో సరిగ్గా ఉండడం లేదని, గొడవలు పడ్డారని తెలిపారు. అంతేకాక, వారు ఇద్దరూ వివాహం చేసుకొనే విషయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. గొడవ విషయంలో నిన్న వీరు ఇద్దరితో మరో ఇద్దరు వ్యక్తులు మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే, ఇద్దరి ఫోన్లలోని కాల్ రికార్డులు పరిశీలిస్తున్న పోలీసులు అన్ని కోణాల్లో కూడా దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్ని ప్రమాదం పట్ల సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్**

సికింద్రాబాద్ లోని స్వప్నలోక్ కాంప్లెక్స్ లో జరిగిన అగ్నిప్రమాదం పట్ల ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం జరగటంతో పాటు, పలువురు గాయపడడం పట్ల సీఎం విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుబాలకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరణించివారికి 3 లక్షల ఎక్స్ గ్రేషియాను సిఎం కేసీఆర్ ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సిఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలతో పాటు, గాయపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో వుండి పరిస్థితులను పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా హోం మంత్రి మహమూద్ అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు సీఎం కేసీఆర్ సూచించారు.

# భారీగా పెరిగిన తలనీలాల ధరలు

**తిరుమల:**

హిందూ సనాతన సంప్రదాయంలో పుణ్యక్షేత్రాల్లో, పవిత్ర ఆలయాల్లో భక్తులు తలనీలాలను సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. అయితే గత కొంతకాలంగా ఏపీలోని ఆలయాల్లోని క్షురకులు తమకు కూడా మిగతా ఉద్యోగుల మాదిరిగానే జీతం ఇవ్వమంటూ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో తాజాగా దేవాదాయ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. తన పరిధిలోకి వచ్చే హిందూ ఆలయాల్లోని తలనీలాల టికెట్ ధరను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాల్లోని తలనీలాల సమర్పణకు ఇప్పటి వరకూ టికెట్ ధర రూ.25లు ఉండగా ఆ టికెట్ ధర రూ. 40కి పెంచింది. ఇక నుంచి ఆలయాల్లో తలనీలాలను తీసే విధులను నిర్వహించే క్షురకులు కమిషన్ గా రూ. 20 లు ఇవ్వాలని దేవాదాయశాఖ ఇన్‌ఛార్జ్ ముఖ్య కార్యదర్శి ఎం.హరి జవహర్‌లాల్ ఆదేశించారు.వాస్తవానికి ప్రస్తుతం తలనీలాల సమర్పణకు టికెట్ ధర రూ. 25 లు ఉంది. ఈ మొత్తం క్షురకులకే ఇస్తున్నారు. ఇక నుంచి వీరందరికీ కమిషన్ ఇవ్వనున్నామని



పేర్కొన్నారు. తలనీలాల ద్వారా వచ్చే మొత్తం ఆదాయాన్ని క్షురకులకే పంచనున్నామని హరి జవహర్‌లాల్ తెలిపారు. అయితే ఆలయాల్లో తలనీలాల ద్వారా వచ్చే ఆదాయం నెలకు రూ.20 వేలకంటే తక్కువగా ఉంటే.. అప్పుడు తలనీలాలను అమ్మడంతో వచ్చే ఆదాయంనుంచి డబ్బులను తీసుకుని మొత్తం ఒకొక్కరికి రూ.20 వేల రూపాయలను చెల్లించనున్నారు. అప్పుడు కూడా క్షురకులకు చెల్లించడానికి ఆదాయం సరిపోకపోతే.. అప్పుడు దేవాలయంలోని ఆదాయంలో 3 శాతం వినియోగించే వీలుని కల్పించారు దేవాదాయశాఖ ఇన్‌ఛార్జ్.

## ప్రమాదం కాదు హత్య

## లక్ష్మి మృతి కేసు హత్యగా మార్పు

**బద్వేలు**

బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్డు జాతీయ రహదారిలో బుధవారం రాత్రి జరిగిన లారీ ప్రమాదంలో లక్ష్మి 27 అనే వివాహిత అక్కడికక్కడే మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే ఇప్పుడు లక్ష్మి మృతిని హత్య కేసుగా మార్పు చేసినట్లు బద్వేలు అర్బన్ సి ఐ వెంకటేశ్వర్లు తెలిపారు బద్వేల్ లోని ఐలమ్మ కాలనీకి చెందిన లక్ష్మి సెల్ ఫోన్ లో మాట్లాడుతూ రోడ్డు దాటుతున్న సమయంలో లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది ఆమె మృతి పై అనేక అనుమానాలు రావడంతో పోలీసులు విచారణ జరిపారు బద్వేల్ పట్టణం సమీపంలోని వల్లలవారిపల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్ లక్ష్మిని కొంతకాలంగా వేధింపులకు గురి చేసేవాడని సమాచారం ఈ క్రమంలో ఈమె బుధవారం రాత్రి ఇంటి పనుల నిమిత్తం బయటికి రావడం జరిగింది లక్ష్మి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో రోడ్డుపై చంద్రశేఖర్ ఆమెతో వాదులాటకు దిగాడు ఆ సమయంలో చంద్రశేఖర్ చెయ్యి లక్ష్మికి తగలడంతో ఆమె అతనితో వాదులాటకు దిగింది వాహనాలు రాకపోకలు రద్దీగా ఉన్న సమయంలో ఇరువురు మధ్య వాగ్వాదం జరగడంతో చంద్రశేఖర్ చెయ్యి తగిలి లక్ష్మి లారీ చక్రాల కింద పడిపోయిందని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు ఈ ఘటనకు సంబంధించి చంద్రశేఖర్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు అక్కడ ఆమెపై జరిగిన గొడవ ఘటన దృశ్యాలను సీసీ కెమెరా పుట్టేజి ఆధారంతో గుర్తించి హత్య కేసుగా నమోదు చేసినట్లు సీఐ తెలిపారు

## అకాల వర్షం - అపార నష్టం

**చాగలమర్రి**

మండలంలో గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుఝాము వరకు గాలి,వాన బీభత్సం సృష్టించింది.ప్రధానంగా మండలంలోని నేలంపాడు, పెద్దబోదనం, చిన్నబోధనం ,ముత్యాలపాడు, ఎం తాండా, శెట్టివీడు, రాంపల్లె తదితర గ్రామాలలో చేతికొచ్చిన మొక్క జొన్న,కొర్ర,తదితర పైర్లు నేలవాలాయి.గాలి,వాన బీభత్సానికి మునగ,బొప్పాయి తదితర పంటలు నేల కూలి రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.మండలంలో సుమారు వెయ్యి ఎకరాలకు పైగా మొక్క జొన్న,500 ఎకరాలకు పైగా కొర్ర పంటలు దెబ్బ తినడంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. మండలంలో వర్షానికి దెబ్బ తిన్న పంటలను ఆయా గ్రామాల వ్యవసాయ,ఉధ్యాన సహాయకులు పరిశీలించారు.ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తో వాకర్ మృతి

**హైదరాబాద్**

సికింద్రాబాద్ పద్మారావు నగర్ పార్క్ లో గత రాత్రి భారీగా కురిసిన వర్షానికి విద్యుత్ హై టెన్షన్ వైర్లు తెగి పడడంతో ఉదయం 6 గంటల ప్రాంతంలో వాకింగ్ కు వచ్చిన పార్సిగుట్ట బాపూజీ నగర్ కు చెందిన ఏ. ప్రదీప్ కుమార్ (39) చూసుకోకుండా అడుగు వేయడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు మార్చురీ కి తరలించారు. చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏబీవీపీ

**హైదరాబాద్**

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఏబీ విపి నాయకులు శుక్రవారం హైదరాబాద్ కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడి చేసారు. వారంతా భారీర్యాలీగా బయలుదేరారు. పోలీసులు వారిని అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఏబీవీపీ నేత సురేష్ కమల్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కుంభకోణంలో సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. టీఎస్పీఎస్సీ చైర్మన్, కార్యదర్శులను అనిత రామచంద్రన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలి. పేపర్ లీకేజీ ఘటనను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు..

## పంటలను పరిశీలించిన మంత్రులు

**వికారాబాద్**

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం మర్పల్లి తాండ లోభారీ వర్షానికి దెబ్బతిన్న. పంటలను రైతు నర్సింహారెడ్డి, రవీందర్ రెడ్డి టమాట క్యాబేజీ పంటలను కొత్లపూర్ గ్రామంలో మంత్రి నిరంజన్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి. కమిషనర్ రఘునందన్ రావు ఎమ్మెల్యే ఆనంద్, జెడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్ పరిశీలించారు.

మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మర్పల్లి మండలం లో అకాల వర్షం కారణంగా పంట నష్టం జరిగినా ప్రతి రైతును అదుకుంటాం. వర్షాకాలం ముగుస్తున్న సమయంలోనే యాసంగి పంట వేసుకొనే విధంగా ప్రణాలికను సిద్ధం చేసుకోవాలి. అలా చేస్తే వడగళ్ళు వర్షం నుండి తప్పించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. మర్పల్లి, మోమిన్పేట్ మండలాలలో వడగళ్ల వర్షం ప్రభావం తీవ్రంగా ఉంది. ప్రతి పంటలను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి. మన ప్రభుత్వం రైతు ప్రభుత్వం. రైతు అడగక ముందే రైతు బందు, రైతు బీమా, రుణా మాపి చేస్తున్న ఎకైక ప్రభుత్వమని అన్నారు.

# ఎమ్మెల్యే కూసుకుంట్లపై పార్టీ కేడర్ మళ్లీ కన్నెర్ర..!

**నల్గోండ :**

హైఓల్టేజ్ స్థాయిలో జరిగిన మునుగోడు ఉపఎన్నికలో సిట్టింగ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఓడించి అసెంబ్లీలో మరోసారి అడుగు పెట్టారు. మునుగోడు ఉపఎన్నిక ముందు కూసుకుంట్ల అభ్యర్థిత్వంపై స్థానిక గులాబీ పార్టీ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి పార్టీ పెద్దలు వచ్చి సర్ది చెప్పడంతో అప్పటికి ఓకే అన్నారు. కానీ.. కూసుకుంట్ల ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆయన తీరులో మార్పు రాలేదన్నది అదే స్థానిక నేతల ఆరోపణ. దీంతో మునుగోడులో జరుగుతున్న పరిణామాలను వీలైతే సీఎం కేసీఆర్ దృష్టికి? కుదరకపోతే మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడానికి అసంతృప్త నేతలు సిద్ధం అవుతున్నారట.ఆనాడు గులాబీ పార్టీ పెద్దల ఆదేశాలతో ఉపఎన్నికలో కూసుకుంట్ల గెలుపుకోసం పనిచేశామని.. ఆయన ఎమ్మెల్యే అయ్యాక పద్దతిలో ఎలాంటి మార్పు లేదని.. తిరిగి కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. 2014లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల.. అప్పుడు కూడా ఇదే విధంగా వ్యవహరించారని.. దాంతో 2018లో ఓడిపోయారని పార్టీ వర్గాలు చెబుతుంటాయి. ఇంతలో ఉపఎన్నిక రావడంతో కేడర్ భగ్గుమంది. ఆ విషయాలను మనసులో పెట్టుకున్నారో ఏమో.. కూసుకుంట్ల తిరిగి వేధిస్తున్నారనేది నేతల ఆరోపణ.ఉపఎన్నికలో సరిగా పనిచేయలేదని కొందరిని కూసుకుంట్ల నిందిస్తున్నారట. గ్రామాల్లో తనకు రావాల్సిన మెజారిటీ రాలేదని.. దానికి మీరే కారణమని మరికొందరిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. గ్రూపులు కట్టి తనకు వ్యతిరేకంగా పనిచేశారని.. టికెట్ రాకుండా అడ్డుపడ్డారని ఇంకొందరిని దూరం పెట్టారట ఎమ్మెల్యే. ఈ పరిణామాలపై మునుగోడులోని గులాబీ నేతలు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మళ్లీ ఒక్కటయ్యారట. తిరిగి ఈ వేధింపులు ఏంటని ప్రశ్నలు సంధిస్తున్నారట. ఒక పరాభవం.. మరో అనుభవం నుంచి కూడా పాఠాలు నేర్చుకోకపోతే ఎలా అనేది వారి ఆవేదన. ఉపఎన్నిక ముగిసి నాలుగు నెలలే అయ్యిందని.. మరో ఆరు నెలల్లో సాధారణ ఎన్నికలు ఉన్నాయని.. ఇలాంటి తరుణంలో కూసుకుంట వైఖరి ఇలాగే ఉంటే ఇబ్బందులు తప్పబోవని పార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయట. ఈ ఆరోపణలను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఖండిస్తున్నా. .మునుగోడు లోని స్థానిక గులాబీ నేతలు మాత్రం తగ్గేదే లేదన్నట్టుగా ఉన్నారట. ఇకపై వివక్ష, వేధింపులు సహించేది లేదని.. తాడో పేడో తేల్చుకుంటామని శపథాలు చేస్తున్నారట. ఇది రాజకీయంగా కీలక సమయం.. ఈ టైమ్‌లో ఎమ్మెల్యే తీరు మారకపోతే.. మార్పు ఎలా ఉండాలో.. ఆ మార్పు ఎలా ఉంటుందో చూపిస్తామని కొందరు సవాల్ చేస్తున్నారట. దీంతో మునుగోడు బీఆర్ఎస్ రాజకీయాలు మళ్లీ వేడెక్కుతున్నాయి.

# లీకేజీలతో చెరువును తలపిస్తున్న మంచినీటి వైపు లైన్లు

**అధికారులు పట్టించుకోవడం లేదు**

**ఫోన్ చేస్తే స్పందించరు**

**పెద్దపల్లి**



పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ఉద్యోగుల తీరు వేరుగా ఉంటుందని మరోసారి నిరుపించుకుంటున్నారు. నీటి సరఫరా విభాగం అధికారి విషయంలో అయితే మరీను. ఫోన్ చేస్తే లేపరు, వాట్సాప్ మెసేజ్ పెడితే స్పందించరు. ఎలా మరి నిత్యం వృధాగా పోతున్న మంచి నీరు, వేసవి కాలం ప్రారంభమయ్యింది. ప్రజలకు ఫిల్టర్ లేకున్నా మంచి నీరు చాలనుకొని వీటినే తాగుతున్న వారు నూటికి తొంబ్బాయి శాతం మంది ఉన్నారు. కొత్త రోగాలు వస్తున్నాయి, పాత కరోనా ఇంకా వెంటాడుతూనే ఉన్నది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పట్టణ ప్రజలకు మంచి నీటిని అందించాల్సిన భాద్యత మున్సిపల్ నీటి సరఫరా అధికారులు, సిబ్బందిది. సిబ్బంది వారి పని వారు సక్రమంగా చేస్తున్నారు. ఉదయం మూడు నుంచి సాయంత్రం వరకు షిఫ్ట్ వారిగా ఆయా వార్డులకు నీటిని అందిస్తున్నారు. కానీ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. సిబ్బంది నీళ్లు వదిలి పెట్టి కూర్చుంటున్నారు. ఇక్కడ కథ నీటి లీకేజి, నీరు సరఫరా అయ్యేంత వరకు లీకేజి అవుతూనే ఉంటుంది. ఒక్క వార్డుకు సుమారు 3 గంటల వరకు నీటిని వదులు తున్నారు. ఒక్క స్థలంలోనే కాకుండా పెద్దపల్లి పట్టణంలో ఏ వార్డుకు వెళ్లినా నీటి లీకేజి దర్శనమిస్తూనే ఉంటున్నది. కొన్ని చోట్ల చిన్న పాటి చెరువులను తలపిస్తున్నాయి. అమర్ నగర్ లో అయితే మూడు చోట్ల లీకేజితో వాటర్ వృధా పోతున్నదని సంబంధిత నీటి సరఫరా అధికారికి రెండు మార్లు ఫోన్ చేస్తే లేపదు. రిప్లై కాల్ రాలేదు. లీకేజి వీడియోలు ఫోటో తీసి పెట్టి వారం గడుస్తున్నా స్పందించ లేదు. ఒక రోజు రెండు రోజులు కాదు నిత్యం ఇదే పరిస్థితి. అయితే నీటి సరఫరా ఆగిపోతే ఆ నిలిచిన నీరు మళ్ళీ అందులోకే వెళుతున్నది. దింతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వేసవి కాలంలో నీటి కాలుష్యం వల్ల డైయేరియా ప్రభలే అవకాశం ఉన్నది. గతంలో పెద్దపల్లిలో డైయోరియాతో చనిపోయిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశమైనది. ఓ వైపు స్వచ్చత, శుభ్రత అంటూ అధికారులు తిరుగున్నారు. మురుగు నీటి నిల్వల వల్ల రోగాలు వస్తాయి అంటున్నారు. ఇలా నిల్వ ఉండే నీటి వల్ల రోగాలు రావా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అమర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం కొద్ది దూరంలో గల ట్రాన్స్ఫార్మర్ వద్ద నీటి లీకేజి మరీ ఘోరంగా ఉంది. ఈ నీటిలో నుండి నడుచుకుంటూ వెళుతున్న పాద చారులకు విద్యుత్ షాక్ తగిలితే బాధ్యత ఎవరు వహిస్తారు. ప్రాణం విలువ లెక్క కట్టడం తప్ప పోయిన ప్రాణం తిరిగి రాదు కదా. ఇంత మొద్దు నిద్రలో ఉన్న సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ లీకేజిల వల్ల నిత్యం కొన్ని వేల నీళ్లు వృధాగా పోతున్నాయి. రోజు ఆ దారుల నుండే అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు వెళుతున్నా ఎందుకు స్పందించడం లేదు. వార్తల కోసం ఫోటోలకు ఫోజులు పెడితే సరిపోదు. ప్రమాదం జరగక ముందే అధికారులు నివారణ చర్యలు, రక్షణ చర్యలు చేపడితే బాగుంటుంది. మున్సిపాలిటీలో నిల్వ ఉన్న మురుగులాగా అధికారులు కూడా అలాగే ఉంటే ఏం చేయాలనేది ఉన్నాతాదికారులదే తుది నిర్ణయం.

# టీడీపీ వారిపై దాడులకు దిగిన వైసీపీ శ్రేణులపై తక్షణం చర్యలకు డిమాండ్

**అమరావతి :**

టీడీపీపోటీ చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. కౌంటింగ్ కేంద్రాల్లో నిబంధనల అమలు, అక్రమాల నివారణపై జిల్లా అధికారులకు, ఎన్నికల అధికారులకు చంద్రబాబు ఫోన్ చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎమ్‌కే మీనా అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్పీ ఫకీరప్ప లతో టీడీపీ అధినేత ఫోన్‌లో మాట్లాడారు. అనంతపురం కౌంటింగ్ సెంటర్‌లోకి ఎటువంటి పాసులు లేకుండా చొరబడి... టీడీపీ వారిపై దాడులకు దిగిన వైసీపీ శ్రేణులపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్ చివరి దశలో పెద్ద ఎత్తున అక్రమాలకు వైసీపీ సిద్ధమైందని ప్రధాన ఎన్నికల అధికారి మీనాకు చంద్రబాబు ఫిర్యాదు చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో లోపాలు లేకుండా, కౌంటింగ్ సెంటర్ల వద్ద నిబంధనలు పూర్తిగా అమలయ్యేలా చూడాలని కోరారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలు, ఎన్నిక బాధ్యులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# చనుపాలు గొంతులో అడ్డుపడి చిన్నారి మృతి

**తిరువనంతపురం :**

దంపతులు పిల్లలు కావాలని కోరుకుంటారు. కాని వారు పుట్టిన కొద్ది రోజులకే చనిపోతే వారి ఆవేదన వర్ణనాతీతం. తన కుమరుడు చనిపోవడంతో తట్టుకోలేని ఓ తల్లి బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. కేరళలాలోని ఇడుక్కి జిల్లాకి చెందిన లిజా(38) అనే మహిళ తన కుమారుడు, భర్తతో కలిసి ఉంటోంది. ఇటీవలే ఆమె మరో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే రోజులాగానే మంగళవారం రోజున తన కొడుకుకి ఆమె పాలిచ్చింది. అయితే ఆ పాలు గొంతులో ఇరుక్కోవడంతో ఆ పసికందు చనిపోయాడు. దీంతో లీజా కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పుట్టిన 28 రోజులకే తన కుమారుడు చనిపోవడంతో లిజా తట్టుకోలేకపోయింది. దీంతో తన ఏడేళ్ల రెండో కుమారుడితో కలిసి ఆమె ఇంటి ప్రాంగణంలో ఉన్న ఓ 40 అడుగుల బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కొడుకు, తల్లి ఇద్దరు చనిపోయినట్లు స్థానికులు గుర్తించారు. వాస్తవానికి లిజా.. అల్కోడే సర్వీస్ కోఆపరేటీవ్ బ్యాంక్ లో మేనేజర్ గా పనిచేసేది. అయితే లిజాకు పుట్టిన మొదటి కొడుకు రెండేళ్ల క్రితం అనారోగ్య సమస్యల వల్ల చనిపోయాడు. ఆ తర్వాత ఆమె మానసికంగా కృంగిపోయింది. మళ్లీ ఇప్పుడు మూడో కొడుకు 28 రోజులకే చనిపోవడం తట్టులేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె బంధువులు తెలిపారు.

## బీజేవైఎం నేతలను పరామర్శించిన డికే

**హైదరాబాద్**

చంచల్ గూడ జైలులో రిమాండ్ లో ఉన్న బీజేవైఎం నాయకులను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ పరామర్శించారు. తరువాత ఆమె మీడియాతో మాట్లాడారు. టీఎస్పిఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. నిరుద్యోగుల యొక్క జీవితాలతో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆటలాడుకుంటుండని ఆరోపించారు. వారి కుటుంబ సభ్యులు చేస్తున్న నటన ప్రపంచంలోనే ఎవరూ సాటి రారని ఎద్దేవా చేశారు. కవిత ఈడీ విచారణకు తన ఆరోగ్యం బాలేదని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. అంతకు ముందు ఇంట్లో సమావేశాలు నిర్వహించి హాజరు కాకపోవడం భయంతోనే నని అభిప్రాయం వ్యక్తం చేశారు. టిఎస్ పి ఎస్సి నియామకాలపై విచారణ చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటిన హుజూర్ నగర్ ఎమ్మెల్యే

**సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ నియజకవర్గం పరిధిలోని.. గరిడేపల్లి మండలంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఓ కార్యక్రమాన్ని ముగించుకొని వస్తుండగా.. మార్గం మధ్యలో రోడ్డు ప్రమాదానికి గురై పరిస్థితి విషమించింది. ఎమ్మెల్యే సైదిరెడ్డి వ్యక్తిగత సిబ్బంది శ్రీను నాయక్ తో.. ఆ వ్యక్తికి సిపిఆర్ చేయించి.. వ్యక్తి ప్రాణం కాపాడిన గన్ మెన్ శ్రీను నాయక్. ఆనంతరం దగ్గరుండి అంబులెన్స్ లో ఎక్కించి మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్య అధికారులను పురమాయించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి. ఆనంతరం వారి కుటుంబానికి ధైర్యం చెప్పినారు. మానవత్వం చాటిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ని, సిపిఆర్ చేసి శ్వాస అందించిన గన్ మెన్ శ్రీనివాస్ నాయక్ ను స్థానికులు అభినందించారు.

# వైసీపీ పతనం మొదలైంది

**విశాఖపట్నం**

వైసీపీ పతనం మొదలైం దని విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి విజయం వైపు దూసుకుపోతుండడంపై ఆయన ఈ వాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఫలి తాలు ప్రభుత్వానికి చెంపదెబ్బలాంటి దని వ్యాఖ్యానించారు.తాము ఎప్పటి నుంచో చెబుతున్నట్టు వైసీపీ వైఫల్యా లు ప్రజల్లోకి బలంగా వెళ్లాయన్నారు. సరైన సమయంలో సరైన విజయం తమ పార్టీ అభ్యర్థులు సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొనసాగిస్తామని, వైసీపీని వచ్చే ఎన్ని కల్లో ఓడించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అఖండ విజయం చేకూర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రులకు గంటా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి హవా?

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్లో జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. తిరుగులేని విజయాలు సాధిస్తామని ఆ పార్టీ నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకకర్గాల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు అందనంత మెజార్టీతో ముందంజలో ఉన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ హవా కొనసాగుతోం ది. వరుసగా ఏడు రౌండ్లు పూర్తైయ్యే సరికి టిడిపి 26,358 ఓట్లతో మెజార్టీలో నిలిచింది.దీంతో టీడీపీ అభ్యర్థి వేపా డ చిరంజీవి రావు ఆధిక్యంలో ఉన్నా రు.అన్ని రౌండ్లలోనూ టీడీపీ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు.పట్టభద్రుల నియోజకవర్గ 7వ రౌండ్ ఫలితాలు చూస్తే టీడీపీ-80,762, వైసీపీ-54,404, పీడీఎఫ్-33464,బీజేపీ-8988 ఓట్లు పోలయ్యాయి.

# సకాలంలో పన్నులు చెల్లించి

# వడ్డీ రాయితీ పొందండి

**నందికొట్కూరు**

నందికొట్కూరు పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 34 ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపు దారులు చెల్లించవలసిన పన్ను బకాయిలను ఏక మొత్తంగా2022,23 రెండవ ఆర్థిక సంవత్సరం వరకు పూర్తిగా చెల్లించాలన్నారు. ఆ విధంగా చెల్లించినచో వడ్డీ లేకుండా చెల్లించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశం కేవలం ఈనెల 31 వరకు మాత్రమే ఉంటుందన్నారు. కాబట్టి నందికొట్కూరు పట్టణ ప్రజలు ఈ అవకాశం ను సద్వినియోగం పరుచుకోవాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ పోయిన చోట వెతుక్కునే పని..

**నిజామాబాద్:**

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలి, ఎమ్మెల్యే గానా లేక ఎంపీగా నా అన్న దానిపై క్లారిటీ ఇచ్చారు. పోయిన చోటే వెతుక్కుంటా అంటున్నారు రేవంత్ రెడ్డి. ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయన్న రేవంత్ ఈ సారి ఎమ్మెల్యే గా నే పోటీ చేస్తానని క్లారిటీ ఇచ్చారు. గతం ఎన్నికల్లో కొడంగల్ తన సొంత నియోజకవర్గంలో ఓటమి పాలైన రేవంత్ రెడ్డి... పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి ఎంపీగా గెలిచారు. తన నియోజకవర్గం కాకపోయినప్పటికి చరిష్మాలతో గెలిచానన్న ధీమా మీడియా చిట్ చాట్ లో ఆఫ్ కెమెరాలో వెల్లడించారు రేవంత్ రెడ్డి. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా తన సొంత నియోజకవర్గం కొడంగల్ నుంచే పోటీ చేస్తానని క్లారిటీ ఇచ్చారు రేవంత్ రెడ్డి.కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేసిన రేవంత్... పక్కా లెక్కలున్నాయన్నారు. దేశంలో కాంగ్రెస్ కు 150 సీట్లు వస్తాయి మిత్ర పక్షాలతో కలిసి కేంద్రంలో అధికారాన్ని సొంతం చేసుకునీటామన్నారు రేవంత్. ఇక రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీజేపీ సింగిల్ డిజిట్ కే పరిమితమువుతునీదని చిట్ చాట్ లో జోష్యం చెప్పారు రేవంత్ రెడ్డి. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో వరుసగా ఏ పార్టీకి 3 సార్లు అధికారం ప్రజలు ఇవ్వలేదని అన్నారు రేవంత్ రెడ్డి. ఈ సారి ప్రజలు కాంగ్రెస్ కె పట్టం కట్టనున్నారని అన్నారు. బిజెపికి రాష్ట్రంలో అంతగా బలం లేదన్నారు రేవంత్. కాంగ్రెస్ తప్పకుండా అధికారంలోకి వస్తుంది. తాను చాలా క్లారిటీగా ఉన్నానని అన్నారు. మరి అధికారంలోమీ వస్తే సీఎం అభ్యర్థి మీరే నా అని జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు తాను చాలా క్లారిటీగా ఉన్నానని సమాధానం ఇచ్చారు రేవంత్. తాను పొలిటికల్ ఎంట్రీ నుంచి క్లారిటీగా ఉన్నానని అందుకే ఎమ్మెల్యే అయ్యాను అప్పుడు క్లారిటీగా ఉన్నాను. ఆ తర్వాత ఎంపీ అయ్యాను. టీపీసీసీ ప్రెసిడెంట్ అయ్యాను ఇప్పుడు కూడా చాలా క్లారిటీగా ఉన్నానని రేవంత్ చెప్పుకొచ్చారు. అంటే సీఎం అవుతాననే దానిపైన తాను క్లారిగా ఉన్నాను అనే దాన్ని చెప్పకనే చెప్పారు రేవంత్ రెడ్డి. ఎంఐఎం బిజెపి బీ పార్టీ అని ముస్లిం లకు కూడా అర్థమైందని... మైనార్టీలు మజ్లీస్ పార్టీని నమ్మరు అని అన్నారు రేవంత్. రాహుల్ జోడో యాత్ర, రాష్ట్రంలో హాత్ సే హాత్ జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోనీదన్నారు రేవంత్. తాము అభ్యర్థుల మీద సర్వే చేయటం లేదు ప్రజల మనసులో ఏముందన్న దానిపై సర్వే చేస్తున్నామన్నారు రేవంత్ రెడ్డి. అందుకే తాము అధికారంలోకి రావడంపై చాలా క్లారిటీగా ఉన్నామని అన్నారు రేవంత్ రెడ్డి.

# టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలో కీలక మలుపు

**హైదరాబాద్:**

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారం తాజాగా కీలక మలుపు తీసుకుంది. నిందితుడు ప్రవీణ్ మొత్తం ఐదు పేపర్లను కంప్యూటర్ నుంచి కొట్టేసినట్టు తేలింది. సిట్ విచారణలో భాగంగా ఈ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. టీఎస్‌పీఎస్‌సీ అధికారులతో భేటీ అయిన సిట్ చీఫ్.. లక్ష్మీ దగ్గర నుంచి పాస్‌వర్డ్‌ను ఎప్పుడు చోరీ చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. ప్రవీణ్‌కి లబ్ది చేకూర్చేందుకు గాను.. కంప్యూటర్ లాన్‌లో రాజశేఖర్ పలు మార్పులు చేసినట్టు తెలిసింది. రాజశేఖర్ సహాయంతోనే ప్రవీన్ పేపర్స్ బాంచ్ కొట్టేశాడు. తన దగ్గరున్న పెన్‌డ్రైవ్‌లో ఆ పేపర్స్‌ని ప్రవీణ్ సేవ్ చేసుకున్నాడు.ఈనెల 5వ తేదీన జరిగిన ఏఈ ఎగ్జామ్ పేపర్‌తో పాటు మరికొన్ని పేపర్లను ప్రవీణ్ కొట్టేశాడు. 12వ తేదీన జరగాల్సిన టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష పేపర్లను సైతం ప్రవీణ్ దొంగలించాడు. భవిష్యత్తులో జరగబోయే అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ పోస్టుల పేపర్లను కూడా ప్రవీన్ తన దగ్గర పెట్టుకున్నాడు. సమయం చూసి, ఈ పేపర్లను విక్రయించాలని ప్రవీణ్ పక్కా ప్లాన్ వేసుకున్నాడు. భవిష్యత్తులో జరిగే పేపర్లన్నింటినీ ఇస్తానని రేణుకకి ప్రవీణ్ హామీ ఇచ్చినట్లు వెల్లడైంది. ఈ పరీక్షలు రాయబోయే అభ్యర్తులను వెతికి.. బేరం మాట్లాడి పెట్టాలని రేణుకకు ప్రవీణ్ చెప్పినట్టు సిట్ విచారణలో బహిర్గతమైంది. మరింత సమాచారాన్ని రాబట్టడం కోసం సిట్ అధికారులు లోతుగా విచారిస్తున్నారు.తనకున్న సాన్నిహిత్యంతో రేణుక అనే యువతి అనే సోదరుడి కోసం ప్రశ్నాపత్రం అడగ్గా, ప్రవీణ్ సిస్టమ్ నుంచి దాన్ని డౌన్‌లోడ్ చేసి, ఆ అమ్మాయికి నేరుగా వాట్సప్ చేశాడు. దాన్ని క్యాష్ చేసుకోవాలనుకున్న ఆ యువకుడు.. తన స్నేహితుల వద్ద నుంచి లక్షల్లో డబ్బులు తీసుకొని, వారికి ఆ ప్రశ్నాపత్రాన్ని పంపాడు. అయితే.. డబ్బులు ఇచ్చే విషయంలో తేడాలు రావడంతో, ఓ యువకుడు 100కు డయల్ చేసి, పేపర్ లీక్ విషయాన్నిచెప్పాడు. అలా ఈ లీకేజ్ వ్యవహారం బట్టబయలైంది.

# టీసీఎస్ కొత్త సీఈవోగా కె.కృతివాసన్

**బెంగళూరు:**



దేశంలోనే అతి పెద్ద ఎ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో అత్యున్నత స్థాయి నాయకత్వ మార్పు జరిగింది. టీసీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ ఒ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేష్ గోపీనాథన్, తన రాజీనామా చేశారు. కంపెనీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. రాజేష్ గోపీనాథన్ వారసుడిగా కె.కృతివాసన్‌ను తదుపరి సీఈవోగా తక్షణం నియమించింది. “2023 మార్చి 16 నుంచి అమల్లోకి వచ్చేలా కె.కృతివాసన్ తదుపరి అఖాగా డైరెక్టర్ల బోర్డు నామినేట్ చేసింది. సంస్థలో 1989 నుంచి వివిధ హోదాల్లో ఉన్న వాసన్, 2023-24లో ఓఆ ఒ అఖాగా బాధ్యతలు స్వీకరిస్తారు” అని అధికారిక ప్రకటనలో ఎఆూ పేర్కొంది.రాజేష్ గోపీనాథన్ రాజీనామ చేసినా, ఈ ఏడాది సెప్టెంబరు 15 వరకు అదే హోదాలో కొనసాగుతారు. అఖా పీఠంపై కృతివాసన్ నిలదొక్కుకునేలా సూచనలు చేస్తారు. నాయకత్వ మార్పు సాఫీగా జరిగేలా చూస్తారు.కె.కృతివాసన్ ప్రస్తుతం కంపెనీ ప్రెసిడెంట్‌గా, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (ఃఈూఎ) బిజినెస్ గ్రూప్‌నకు గ్లోబల్ హెడ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత 34 సంవత్సరాలుగా ఎఆూతో అనుబంధం కలిగి ఉన్నారు. రాజేష్ గోపీనాథన్ ఎఆూలో 22 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. గత ఆరేళ్లుగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఒ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టీసీఎస్ సీఈవో చైర్ నుంచి టాటా సన్స్ ఛైర్మన్‌గా 2017 ఫిబ్రవరిలో ఎన్.చంద్రశేఖరన్ బాధ్యతలు స్వీకరించిన సమయంలోనే, చంద్రశేఖరన్ వారసుడిగా గోపీనాథన్ వచ్చారు. అప్పటి నుంచి టీసీఎస్‌ను ముందుండి నడిపిస్తున్నారు.టీసీఎస్‌తో 22 ఏళ్ల ప్రయాణం చాలా ఉత్తేజకరమైనదని, రాజీనామా ప్రకటన తర్వాత రాజేష్ గోపీనాథన్ వెల్లడించారు. తన జీవితంలోని తదుపరి దశలో ఏం చేయాలన్నదానిపై తనకు కొన్ని ఆలోచనలు ఉన్నాయని, ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి 2023 సరైన సమయమని, అందుకే టీసీఎస్ నుంచి బయటకు వెళుతున్నట్లు తెలిపారు. ఎన్.చంద్రశేఖరన్‌తో కలిసి పనిచేసిన అనుభవం చాలా ఆహ్లాదకరంగా ఉందని అన్నారు. కె.కృతివాసన్‌తో కలిసి పనిచేసిన అనుభవాలపైనా మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా క్రితితో కలిసి పనిచేశానని, టీసీఎస్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లగల సమర్థుడని తాను నమ్ముతున్నానని, కృతి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తానని గోపీనాథన్ చెప్పారు.రాజేష్ గోపీనాథన్ హయాంలో టీసీఎస్ బిజినెస్ 10 బిలియన్ డాలర్లకు పైగా పెరిగిందని, మార్కెట్ విలువ కూడా 70 బిలియన్ డాలర్లకు పైగా పెరిగిందని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ పేర్కొన్నారుఐటీ రంగంలో, కేవలం వారం రోజుల వ్యవధిలోనే దలాల్ స్ట్రీట్ చూసిన రెండో అతి పెద్ద నాయకత్వ మార్పు ఇది. ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ పదవికి గత వారం రాజీనామా చేసిన మోహిత్ జోషి, టెక్ మహీంద్రలో చేరారు. డిసెంబర్‌లో పదవీ విరమణ చేయనున్న సీపీ గుర్నానీ స్థానంలో ఆ కంపెనీ ఓఆ ఒ అఖా గా జోషి విధులు నిర్వహిస్తారు.

# సూత్రధారి ప్రవీణ్... పాత్రధారి రేణుకా

**హైదరాబాద్:**

టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సిట్ విచారణ వేగవంతం చేయటంతో... కీలక సమాచారం బయటికి వస్తోంది. ఇప్పటి వరకు ఏఈ పరీక్ష పేపర్ మాత్రమే లీక్ అయిందని గుర్తించగా.... సిట్ విచారణలో ప్రవీణ్ అక్రమాలు మరిన్ని బయటకు వచ్చినట్లు సమాచారం.ప్రవీణ్ పెన్ డ్రైవ్ ను సీజ్ చేసిన పోలీసులు... ఎఫ్ఎస్ఎల్ కి పంపించి విశ్లేషించారు. అయితే ఇందులో కేవలం ఏఈ పరీక్షా పత్రం కాకుండా... టౌన్‌ప్లానింగ్, వెటర్నరీ అసిస్టెంట్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై పోలీసులు అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. ఇక కేవలం ప్రవీణ్ పెన డ్రైవ్ మాత్రమే కాకుండా... ఈ కేసులో అరెస్ట్ అయిన తొమ్మిది మంది నిందితుల ఫోన్లను కూడా పోలీసులు ఎఫ్ఎస్ఎల్ కి పంపించారు. మరోవైపు నిందితుల కస్టడీకి కోర్టు అనుమతి ఇస్తే.. మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే... నిందితులు గత కొంతకాలంగా ప్రధానంగా ఎవరితో మాట్లాడారన్న విషయాలపై కూడా సిట్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. వీటి ఆధారంగా మరికొంత మందిని కూడా అరెస్ట్ చేస్తారని సమాచారం.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే. ప్రశ్నాపత్రాల కొనుగోలు కోసం తన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులతో రేణుక సంప్రదింపులు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. రేణుక తమ్ముడికి ఏఈ పరీక్షకు హాజరయ్యే అర్హత లేకపోయినా అతని పేరుతో ప్రశ్నాపత్రాల కోసం ప్రయత్నించినట్లు తేల్చారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి వద్ద సెక్రటరీగా ఉన్న ప్రవీణ్ నుంచి ప్రశ్నాపత్రాలు సేకరించి వాటిని విక్రయించేందుకు అభ్యర్థులతో బేరం కుదుర్చుకొని రూ.లక్షలు కాజేసేందుకు వ్యూహరచన చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. తన సోదరుడు రాజేశ్వర్ నాయక్‌కు ఏఈ ప్రశ్నపత్రాలు కావాలంటూ రూ.10 లక్షలకు ప్రవీణ్‌తో రేణుక బేరం కుదుర్చుకుంది. టీటీసీ చదివిన రాజేశ్వర్ కాంట్రాక్టు ఉద్యోగం చేస్తున్నాడు. ఏఈ పరీక్ష రాసేందుకు కావాల్సిన విద్యార్హత అతనికి లేదు. అయినా అతని కోసం ప్రశ్నపత్రం కావాలని ప్రవీణ్‌తో చెప్పింది. అదే సమయంలో ప్రశ్నపత్రాలు సమకూరుస్తానంటూ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కె.నీలేష్‌నాయక్, పి.గోపాల్ నాయక్‌లతో రేణుక రూ.14 లక్షలకు బేరం కుదుర్చుకుంది. వారి వద్ద డబ్బులు తీసుకుని ప్రవీణ్‌కు ఇచ్చింది. ఆ డబ్బును ప్రవీణ్ తన బ్యాంకు ఖాతాలో జమ చేశాడు.రాజమండ్రిలో ఉన్న తన బాబాయికి ప్రవీణ్ రూ.3.5 లక్షలు ఆన్‌లైన్‌లో పంపినట్టు పోలీసులు గుర్తించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగి రాజశేఖర్‌కు ప్రవీణ్ డబ్బు ఆశ చూపించి ప్రశ్నపత్రాలను సంపాదించాడు. రేణుక ఇచ్చిన రూ.10 లక్షల్లో అతనికి కొంత ఇస్తానని చెప్పాడు. ఈలోపే పేపర్ లీక్ వ్యవహారం బయటపడటంతో రాజశేఖర్‌కు సొమ్ము అందలేదని పోలీసులు గుర్తించారు.ఇక పేపర్ లీక్ వ్యవహారంలో పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఓ కానిస్టేబుల్ కూడా ఉన్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా మన్సూర్‌తల్లి తండాకు చెందిన కె.శ్రీనివాస్ 2020లో పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్నాడు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఎస్సై ప్రిలిమినరీ, దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. మెయిన్స్‌కు పరీక్షకు సిద్ధమవుతూ ఫిబ్రవరి 1 నుంచి సెలవులో ఉన్నాడు. ప్రశ్నపత్రాలు విక్రయిస్తానంటూ రేణుక ఫోన్ చేసినప్పుడు తనకు అవసరం లేదని చెప్పాడు. ఏఈ పరీక్షలకు సిద్ధమవుతున్న కొందరు అభ్యర్థుల సమాచారం సేకరించి ఆమెకు ఇచ్చాడు. పోలీస్ కానిస్టేబుల్‌గా ఉంటూ ప్రశ్నాపత్రాల లీకేజీ సమాచారం తెలిసినా ఇవ్వకపోవడంపై ఉన్నతాధికారులు తీవ్రంగా తీసుకున్నారు. శ్రీనివాస్ వ్యవహారంపై సీపీ కార్యాలయానికి నివేదిక పంపినట్టు మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాలు లీకైనట్లు తెలియగానే టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలోని కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌లోకి వచ్చే సిబ్బంది వివరాలను అధికారులు సేకరించారు. కంప్యూటర్లు, ల్యాన్ ఉన్న గదుల్లోకి ప్రవీణ్‌కుమార్ వచ్చినట్టు గుర్తించారు. కాన్ఫిడెన్షియల్ విభాగంలో ఉండే ప్రశ్నపత్రాలకు సంబంధించిన సమాచారం గురించి తెలుసుకునేందుకు ప్రవీణ్ ఆసక్తి చూపేవాడని, రహస్య వివరాలపై తమతో చర్చించాడని ఓ ఉద్యోగి పోలీసులకు తెలిపాడు. అతనిపైనే అనుమానాలున్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కమిషన్ అధికారులు పేర్కొన్నారు. దీంతో పోలీసులు ప్రవీణ్ ఫోన్ స్వాధీనం చేసుకోవడంతో అసలు విషయం బయట పడింది.ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన రేణుక 2018లో టీజీటీ హిందీ పోస్టుకు రేణుక ఎంపికైంది. వనపర్తి జిల్లా బుద్ధారం గ్రామ పరిధిలోని బాలికల ఎస్సీ గురుకుల పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి పోలీసులు అదుపులోకి తీసుకునే రోజు వరకు రేణుక మొత్తం 16 రోజులు సెలవు పెట్టినట్లు గుర్తించారు. జనవరిలో 23, 28, 31 తేదీల్లో, ఫిబ్రవరిలో 1వ తేదీ, 4 నుంచి 8 వరకు, 24న సెలవు పెట్టింది. మార్చి 4, 5 తేదీల్లో ఏఈ పరీక్ష జరిగినపుడు కూడా సెలవు తీసుకుంది. తన బాబుకు బాగా లేదని, సెలవు కావాలంటూ ప్రిన్సిపల్‌కు 4న అర్ధరాత్రి ఒంటి గంటకు వాట్సప్ మెసేజ్ పెట్టింది. 5న సీవోఈ ప్రవేశపరీక్షకు ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వర్తించేందుకు రావాలని కోరినా రాలేదని తెలిసింది. తమ మరిది చనిపోయారని, మూడు రోజుల సెలవులు కావాలని 10న వాట్సప్ ద్వారా కోరింది. దీంతో ప్రిన్సిపల్ 10, 11, 12 తేదీలను సెలవుగా మార్కు చేశారు.మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా సెలవులో ఉన్నారని సిబ్బంది భావించారు. అదేరోజు సాయంత్రం ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం బయటపడింది. టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ పోస్టుల రాతపరీక్ష ఈ నెల 12న జరగాల్సి ఉంది. మార్చి 10, 11, 12, 13 తేదీల్లో కూడా ఆమె సెలవులు పెట్టడాన్ని గుర్తించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో రేణుకను సస్పెండ్ చేయనున్నట్లు గురుకుల సొసైటీ వర్గాలు వెల్లడించాయి.

# స్వప్నలోక్ కాంప్లెక్స్ ప్రమాదంలో ఆరుకు చేరిన మృతులు

**హైదరాబాద్:**

సికింద్రాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదంలో ఆరుగు మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారు. స్వప్నలోక్ కాంప్లెక్స్ 7, 8 అంతస్థుల్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో చాలా మంది చిక్కుకున్నారు. వారిలో ఆరుగురు ఊపిరి ఆడక మృతి చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి కొందర్ని రక్షించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలు ఆర్పారు. స్వప్నలోక్ కాంప్లెక్స్ లో బట్టల షాపులు, గోడౌన్లు ఉన్నాయి. సెల్ ఫోన్ టార్చ్‌లు చూపిస్తూ రక్షించాలని పలువురు వేడుకున్నారు. సికింద్రాబాద్ ప్యాట్నీ వద్ద గల స్వప్న లోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్వప్నలోక్ కాంప్లెక్స్ లోని 7,8 అంతస్థులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టంగా పొగ వ్యాపించడంతో పలువురు ఆఫీసుల్లోంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఈ కాంప్లెక్స్ లో పలు కార్యాలయాలతో పాటు వాణిజ్య సముదాయాలు ఉండడంతో పదుల సంఖ్యలో ఉద్యోగులు చిక్కుకున్నారు. సహాయం కోసం ఫోన్ టార్చ్ చూపిస్తూ ఆర్తనాదాలు చేశారు. మంటల్లో చిక్కుకున్న వారు పొగతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ప్రమాదం సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నించారు. మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయచర్యలు చేపట్టారు ఫైర్ సిబ్బంది. అయితే అప్పటికే ఆరుగురు చనిపోయినట్టు గుర్తించారు. మంటలు వ్యాపించిన పొగ కారణంగా వాళ్లు ఇబ్బంది పడి మరణించారు. మరణించినవారిలో నలుగురు మహిళలు ఉన్నారు. శివ, ప్రశాంత్, శ్రావణి, ప్రమీల, వెన్నెల, త్రివేణి, వీళ్లంతా పాతికేళ్లలోపు ఉన్నవాళ్లే. వీళ్ల మృతదేహాలను పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతులంతా ఐదో ఫ్లోర్‌లో ఉన్న ఓ కంపెనీలో పని చేస్తున్నట్టు గుర్తించారు. వాళ్లను అతి కష్టమ్మీద అగ్నిమాపక సిబ్బంది బయటకు తీశారు. ప్రమాదంపై కలెక్టర్ స్పందించారు. ఆరుగురు చనిపోయినట్టు ధ్రువీకరించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు వెల్లడించారు. ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటించలేదని విచారణలో తేలితే చర్యలు తీసుకుంటామన్నారు.అగ్నిప్రమాదంతో ఆ బిల్డింగ్‌తో పాటు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో అసలు ఏం జరుగుతుందో తెలియక ఆ భవనంలో ఉన్న వాళ్లు భయపడ్డారు. మెట్ల మార్గంలో రాలేకపోయారు. ఆర్తనాదాలు చేశారు. చిమ్మ చీకట్లలో ఎటు వెళ్తున్నారో తెలియక ఇబ్బంది పడ్డారు. ఈ గందరగోళంలోనే ఏడుగురిని అధికారులు కాపాడారు. పది మంది వరకు లోపలే ఉండిపోయారు. అందులో ఆరుగురు మృతి చెందారు. మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఘటనాస్థలాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. ఆపరేషన్ పూర్తయ్యే వరకు సహాయచర్యలు పర్యవేక్షించారు

# కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలి

**హైదరాబాద్:**



టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ హైదరాబాద్ గన్ పార్క్ వద్ద దీక్ష మొదలుపెట్టారు. బీజేపీ ఆఫీసు నుంచి కార్యకర్తలతో ర్యాలీగా బయలు దేరిన బండి.. గన్ పార్క్ వద్ద అమరులకు నివాలులు అర్పించి దీక్ష ప్రారంభించారు. దీంతో గన్ పార్క్ వద్ద తీవ్ర ఉధృతి నెలకొంది. పోలీసులు బారీగా బలగాలను మోహరించి బీజేపీ కార్యకర్తలను అదుపుచేస్తున్నారు. పోలీసులు గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అన్ని రంగాల్లో ఫెయిల్ అయిందని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బండి పేర్కొన్నారు. గ్రూప్ 1 ప్రశ్న పత్రం లీక్ చేసి లక్షల మంది విద్యార్థుల ఉసురు పోసుకున్నాడని కేసీఆర్ పై బండి సంజయ్ మండిపడ్డారు. పేపర్ లీక్ పై ఇంత జరుగుతున్నా నోరు మెదపని సీఎం ఉంటే ఎంత ఊడితే ఎంత అని ప్రశ్నించారు. సీఎం.. పేపర్ లీక్ పై తక్షణమే స్పందించి సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో గెలిచిన బీజేపీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డికి బీజేపీ కార్యకర్తలంతా ఘన స్వాగతం పలికారు. రాబోయే ఎలక్షన్ లో గెలిచేది బీజేపీ ప్రభుత్వమే అని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. అందుకు, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో గెలిచిన ఏవీఎన్ రెడ్డి బీజేపీకీ స్ఫూర్తి, ఆదర్శం అని బండి అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తోందని బండి విమర్శించారు. ఈ ప్రభుత్వానికి టీచర్లే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు బండి సంజయ్ దీక్షను భగ్నం చేయడానికి పోలీసులు ప్రయత్నించారు. గన్ పార్క్ ను చుట్టుముట్టి బండి సంజయ్ ను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే బండి సంజయ్ చుట్టూ మహిళా కార్యకర్తలు ఉండటంతో మహిళా పోలీసుల్ని కూడా పెద్ద ఎత్తున పిలిపిచి వారిని తప్పించేందుకు ప్రయత్నించారు. దీక్ష స్థలం వద్ద నుంచి వెళ్లిపోవాలని అందరికీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే బీజేపీ కార్యకర్తలు పోలీస్ గో బ్యాక్.... కేసీఆర్ డౌన్ డౌన్ నినాదాలు చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడంతోపాటు మంత్రి కేటీఆర్ ను కేబినెట్ నుండి బర్తరఫ్ చేసేదాకా దీక్ష నుండి కదిలేది లేదని కార్యకర్తలు స్పష్టం చేశారు. అరెస్ట్ చేయడం కష్టం కావడంతో ట్రాఫిక్ కు ఇబ్బంది అవుతోందని.. బండి సంజయ్ అక్కడ్నుంచి వెళ్లిపోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయితే ప్రజలకు, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా దీక్ష చేస్తున్నామని బండి సంజయ్ పోలీసులకు తెలి?పరు. ప్రశాంతంగా దీక్ష చేస్తున్న తమపై బలవంతపు చర్యలొద్దని కార్యకర్తలను బలవంతంగా తరలిస్తే తీవ్ర పరిణామాలుంటాయని బండి సంజయ్ హెచ్చరించారు.

# అల్లరి నరేష్, విజయ్ కనకమేడల, షైన్ స్క్రీన్స్ 'ఉగ్రం' ఫస్ట్ సింగిల్ దేవేరి మార్చి 19న విడుదల

'నాంది' చిత్రంతో కమర్షియల్ హిట్ అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం' తో వస్తున్నారు. అల్లరి నరేష్‌ని ఫెరోషియస్ పోలీస్ గా చూపించిన ఉగ్రం టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ దేవేరి ను మార్చి 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. వర్షం పడుతుండగా అల్లరి నరేష్ , మిర్నా బైక్ పై కూర్చొని వున్న అనౌన్స్ మెంట్ పోస్టర్ ని చూస్తుంటే.. దేవేరి ఒక అందమైన రొమాంటిక్ మెలోడీ అనిపిస్తుంది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న 'ఉగ్రం'ను షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. తూమ్ వెంకట్ కథ అందించగా, అబ్బూరి రవి డైలాగ్స్ రాశారు. సిద్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ఈ ఏడాది వేసవిలో సినిమాను థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: అల్లరి నరేష్, మిర్నా



# నేచురల్ స్టార్ నాని, 'దసరా'కు యు/ఎ సర్టిఫికేట్ - పర్ఫెక్ట్ రన్‌టైమ్ లాక్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ 'దసరా' మార్చి 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు శ్రీకాంత్ ఒదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెన్సార్ ఫార్మాలిటీని కూడా పూర్తి చేసుకుంది. దసరాకు సెన్సార్ బోర్డ్ యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. సినిమా రన్ టైమ్ 2:36 గంటలుగా లాక్ చేశారు. ఇలాంటి జానర్ సినిమాలకు ఇది పర్ఫెక్ట్ రన్‌టైమ్. టీజర్, ట్రైలర్‌లో చూసినట్లుగా కథకు భారీ స్పాన్ ఉంది. ఇందులో పల్లెటూరి స్నేహితుల మధ్య అందమైన బాండింగ్, రస్టిక్ లవ్ స్టొరీ, మునుపెన్నడూ లేని విధంగా యాక్షన్, అందరినీ కదిలించే భావోద్వేగాలు ఇందులో వున్నాయి. డి-గ్లామరస్‌గా కనిపించే ఛాలెంజింగ్ పాత్రను పోషించారు నాని. పరిస్థితులకు అనుగుణంగా భిన్నంగా ప్రవర్తించే అనూహ్య పాత్రలో కనిపిస్తారు. ధరణిగా అతని పవర్-ప్యాక్డ్ షో సినిమా బిగ్గెస్ట్ యూఎస్ పి లలో ఒకటిగా ఉంటుంది. అలాగే వెన్నెలగా కీర్తి సురేష్ పాత్ర దసరా లో చాలా సర్ప్రైజింగ్ ఉండబోతుంది. దీక్షిత్ శెట్టి నాని స్నేహితుడిగా కనిపించ నున్నారు. సముద్రఖని పాత్ర కూడా కీలకంగా ఉండబోతోంది. నిజానికి సినిమాలోని ప్రతి పాత్రకు తనదైన ప్రాధాన్యత ఉంటుంది.సత్యన్ సూర్యన్ ప్రతి సన్నివేశాన్ని అత్యంత ఆకర్షణీయంగా చిత్రీకరించగా, సంతోష్ నారాయణన్ తన మ్యూజిక్ మాయాజాలంతో సన్నివేశాలను మరో స్థాయికి ఎలివేట్ చేశారు. సినిమా ప్రధాన భాగాన్ని పల్లెటూరి నేపథ్యంలో రూపొందించారు. భారీ ఖర్చుతో 22 ఎకరాల్లో సహజమైన పల్లెటూరి వాతావరణం రిక్రియేట్ చేస్తూ ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్లా అద్భుతమైన సెట్స్ వేశారు. ఎస్ఎల్‌వి సినిమాస్ సుధాకర్ చెరుకూరి ఎక్కడా రాజీపడకుండా భారీ బడ్జెట్ తో 'దసరా'ని అద్భుతంగా నిర్మించారు. అది ట్రైలర్‌లో స్పష్టంగా కనిపించింది. ట్రైలర్ కేవలం శాంపిల్ మాత్రమే. సినిమాలో చాలా సర్ప్రైజ్‌లు ఉంటాయి.










Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950